Reg. No. 1118. 311 536 వెల రెండు అణాలు

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. Andhra Patrika Madras, Saturday, 7-8-43 No. 108

బడాగ్లియో రాజీనామాకోసం ఇటలీప్రజల అందోళన

యుద్ధంకొనసాగించుటకు ఇటలీ మంత్రివర్గ నిర్ణయము

ఫాసిస్టు పార్టీపై ఇటలీ ప్రభుత్వచర్య

రోము, ఆగస్టు 6:—

ఇటలీలో బడాగ్లియో ప్రభుత్వము క్రమముగా రాజకీయప్రశాంతిని నెలకొల్పి, పశ్చిమను రాజ్యాంగ పద్ధతుల నమలు పరచుటకు చర్య జరుపునని మెస్సాజెరో అను ఇటాలియను పత్రిక వ్రాసినది. రాజ్యాంగసమస్యల నొకొక్కదానినే పరిష్కరించి యుద్ధము ముగిసిన నాలుగు నెలలలోగా ఇటలీలో సహజపరిస్థితులు నిర్వడునట్లు చూచుటకును, ఈ లోపుగా మిత్రదేశములతో యుద్ధము కొనసాగించుచుండుటకును బడాగ్లియో ప్రభుత్వము నిశ్చయించినట్లు ఈ పత్రిక ప్రకటించెను.

బడాగ్లియో రాజీనామా కొరకు ఆందోళన

ఇటలీలో పెద్ద నగరములలో ప్రజలు గుంపులుగా కూడి బడాగ్లియోగారి రాజీనామాను వాంఛించుచున్నారు. మిత్రమండలితో యుద్ధము మానవందుకు వారికి బడాగ్లియోగారిపై ఆగ్రహముగా నున్నది. వారిబదులు రాకమునుపు లను అంబ్రోగారు అధికారము వహించవలెనని ప్రజల అభిప్రాయము. వెంటనే ఎన్నికలు జరిగి ప్రజలు తమ కిష్టము వచ్చిన ప్రభుత్వమును ఎన్నుకొను పద్ధతి కల్పించవలెనని ట్యూరినులో ప్రదర్శనములు జరిపిన ప్రజాసమూహము తనకోరికలను వ్యక్తపరచెను.

ఇటలీ ఆర్థికద స్థితి

ఆర్థికంగాకూడ ఇటలీ దుస్థితి పాలైయున్నది. ప్రభుత్వంవారు కొల్లించవలసిన ఋణమెంతో ప్రభుత్వంవారు నిన్న లెక్కలు ప్రకటించిరి. ఆ మొత్తము విపరీతముగా నున్నది. యుద్ధవ్యయము నెలకు 800 కోట్ల లైర్లు.

రోముపై మరల దాడులు జరుగను

"వాతావరణస్థితి సరిగా లేకపోవుటవల్లనే ఇటలీ ముఖ్యపట్టణమగు రోము బుధవారం దాడి తప్పించుకొనెను. వీలైనంతత్వరలోనే ఆపట్టణముపై బాంబులు వేయగలము" అని ఉత్తరాఫ్రికాలో మిత్రమండలి కేంద్రస్థానములో సమాచారము తెలిసెను.

ఇటలీలో ముఖ్యమైన పార్టీలనాయకులు బడాగ్లియోగారికి స్వయంగా ఒక అర్జీ వాఖలు జేసిరి. ప్రజలలో అధికసంఖ్యాకుల అభిప్రాయముప్రకారం మిత్రమండలితో యుద్ధము మానుట వివేకమనియు మానకపోవుట నష్టకారణమనియు ఆ అర్జీ తెలుపుచున్నది.

ఫాసిస్టుపార్టీపై చర్య

ఫాసిస్టు పార్టీవారికి బ్యాంకులలోకల డబ్బు వారికొసగరాదనియు, బ్యాంకులలో స్తంభింప జేయవలెననియు ఇటలీప్రభుత్వము ఉత్తరువు జారీ చేసెను.

ఫాసిస్టుపార్టీ కార్యదర్శియగు కౌంట్ స్కోర్జా గారిపైనను మరి పదముగ్గురిపైనను, మోసకళ్యత్నము లారోపించిరను నేరమారోపింపబడినది. ప్రత్యేక విచారణసంఘము విచారించుచున్నది. ఈ పదుగురిలోనొందరు ముఖ్యమైన యుద్ధ పరిశ్రమలకు ఇతర పరిశ్రమలకు సంబంధించినవారు.

సిసిలీలో పోరాడుచున్న భారతీయ సేనలు

పంజాబీపటాలములు రాజపుత్రపటాలములు పఠానుసేనలు, బెలూచీసేనలు సిసిలీలో దుర్గరక్షణకై నియమింపబడియున్నవి. ఈ భారతీయపటాలములు ఉత్తరాఫ్రికాయుద్ధంలో చాలా అనుభవం పడినవి యున్నవి. ఇవి ముందంజవేసి పోరాడుటకు గాక, ఆక్రమింపబడిన ప్రాంతాలను కాపాడుటకు వీలుకై పున దుర్గరక్షణముల కొరకై నియమింపబడుచున్నవి.

బ్రిటిషు అస్పత్రినావ ముంచబడెన

లండను, ఆగస్టు 6:

సిసిలీ దండయాత్ర ఆరంభమైన మొదటి రాత్రిలోనే సిసిలీ తీరప్రదేశ ఒక బ్రిటిషు ఆస్పత్రినావపై శత్రువులు బాంబులు వేసి ముంచివేసిరి. ఆ నావపేరు "టాలంబా" ఆ నావలో దీపాలన్ని వెలుగుచుండెను. ఆ నావలో గాయపడినవారు చాలామంది చికిత్స పొందుచున్నారు. ఆ క్షతగాత్రు లందరును జాగ్రత్తగా ఆ నావ మునిగి పోవునపుడు మరొకనావలోనికి చేర్చబడిరి.

సిసిలీదండయాత్ర ఆరంభించుటకై 3,266 నావల మీద ఒక్క మారుగా మిత్రసేనలు సిసిలీలోని 85 మైళ్ల తీరప్రాంతముమీద దింపబడెను. వీరి ఆధ్యక్షత కన్నింగ్‌హోంగారు ఆ నౌకాదళానికి పదాధిపత్యము వహించిరి. ఈ నౌకాదళములో పెద్దరకం యుద్ధనావలు మొదలుకొని, చిన్న పడవలవరకు కలవు. భారతీయ నౌకాదళము, కెనడా నౌకాదళములో చేరిన నావలు కూడా కలవు.

బర్లినుఅరక్షితనగరమా?

జర్మనీ త్వరలో ప్రకటనచేయునని వదంతులు

ఇస్తాన్‌బుల్, ఆగస్టు 7:—

జర్మనీ ముఖ్యపట్టణమగు బర్లిను అరక్షిత నగరముగా ప్రకటింపబడునని టర్కీలోని జర్మను ప్రముఖులలో వదంతులు వ్యాపించుచున్నవి. అచ్చటనుండి జర్మను మంత్రివర్గమును ఇతర ప్రభుత్వ కార్యాలయములను డ్రెస్డెన్-లీప్జిగ్-మ్యూనిచ్ ప్రాంతములకుపోవచ్చును. సైనికరక్షణగాని ప్రభుత్వ కార్యాలయములులేని అరక్షిత నగరముపై మిత్రవిమానములు బాంబులు వేయవలసిన అవశ్యకత యుండదు. బర్లినునగర విధ్వంసము జరుగకుండ నివారితమగును.

గెబెల్సు ప్రకటన

లండను, ఆగస్టు 6:—

బర్లిను నుండి పిల్లలను ముసలివాళ్లను పనిలేని స్త్రీలను పంపివేసినట్లు జర్మనుమంత్రి గెబెల్సుగారు రేడియోద్వారా వెల్లడించుచు ఇట్లు చెప్పిరి:—"ఈ నగరము దాడులకు గురియగునని అనుమానింప వీలగుటవల్ల ఇట్టి చర్య అవసరమయ్యెను. నగరమునుండి సర్వులను పంపివేయు ఉద్దేశ్యము మా కెంతమాత్రమును లేదు. స్త్రీ బాలవృద్ధుల రక్షణార్థము ఇట్లు చేసితిమే కాని దాడులనిన మాకు భయం కలిగికాదు. జర్మనీ చెదిరినదని బ్రిటిషు పత్రికలు వ్రాయువ్రాతలకు ఆధారము లేదు. మేము విమానదాడులు సాగించునపుడు బ్రిటిష్ ప్రభుత్వము పిల్లలను లండను నుండి పంపివేసినపుడు బ్రిటిషుప్రజలు చెదిరిపోయినరనియు, లండనుపూర్తిగా ఖాళీయగుననియు మేమును తలచితిమి. కాని ఆ ఊహ నిరాధారమని తర్వాత విదితమయ్యెను. బర్లిను ప్రజలు బెగ్గడిల్లిరని బ్రిటిషువారిప్పుడన కొనుటకూడ, ఆరీతిగానే పొరపాటు."

చైనాకోస్తావెంట జపానుయుద్ధనావల గస్తీ

చైనాకోస్తాలోని పూర్వీపరగణాలోని క్వాయింగు పరగణాలోను గల రేవు పట్టణములమీద మిత్రమండలియొక్క జలాంతర్గాములు ఫిరంగులను రేకెత్తుచుండుటవల, జపాను యుద్ధనావలు ఆ ప్రాంతము వెంట మెలకువగా తిరుగుచున్నదని చైనాసైనిక శాఖాధికారి యొకడు తెల్పెను.

రష్యనుసేనలు ఖార్కావు వైపుకు పురోగమిస్తున్నవి

ఒక్కనెలలో జర్మనులకు కలిగిన విపరీత నష్టములు

మాస్కో, ఆగస్టు 6:—

బియల్గరాడును పట్టుకొన్న సోవియటు సేనలు ఒక క్షణమైనను ఊరకొనుటలేదు. ఇప్పటికి సుమారు 70 మైళ్ల దక్షిణమున యూక్రేనులోగల ఖార్కావు నగరమువంకకు నడక సాగించుచున్నవి. 40 మైళ్ల వెడల్పుగల ప్రదేశమునిందుగా ఖార్కావు వంకకు పదిహేను ఇరవైమైళ్లు ముందుకు వచ్చెను. పట్టుపడిన స్థలములలో జోలోవుష్కి రైలుస్టేషను ముఖ్యమైనది. రెండు వేలమంది జర్మనులు మరణించిరి.

యూక్రేనులో వారాషిలా గ్రాడుకు వైరృతిగా ఇదివరకునుంచి జరుగుచున్న యుద్ధము అంతరము లేకుండ సాగుచునే యున్నది. 86 శత్రువిమానములిక్కడ కూలినవి.

బ్రియాన్స్కు వంకకు పురోగమనము

ఓరెలును పట్టుకొన్న సోవియటు సేనలు అచ్చటికి 35 మైళ్లు వైరృతిగా ఓకా నదీతీరమునన్నున్న క్రామీ పట్టణమునుకూడ శత్రురహిత మొనరించి తమ అధీనమునకు తెచ్చుకొనెను. క్రామీ మీదుగా ఒక రష్యనుసేన బ్రియాన్స్కు వంకకు పోవుచున్నది. ఓరెలున కుత్తరమునుండి ఒక రష్యుకేసేన బ్రియాన్స్కువంకకు పయనము సాగించుచున్నది. బ్రియాన్స్కు, ఓరెలకు వాయవ్యమునగల ముఖ్య జర్మనుకేంద్రము.

జర్మనులిక్కడ నిలువబడగలరు?

ఓరెలునుండి బ్రియాన్స్కువంకకు నిన్క్రిందుగా జర్మను సేనలు బహుశః బ్రియాన్స్కుకు ఇంకను 25 మైళ్ల ఇవతల నావిలా రాబేవు జికోవోల మీదుగా పోవుగీత వద్ద నిలువబడి యుద్ధము చేయవచ్చును. అలాగా ఎచ్చటను వారికి అనుకూలముగా లేదు.

బ్రియాన్స్కుకు ఉత్తరమునను పూర్వమున వర్షములు కురిసి నేల బురదగా నుండుటచేత బ్రియాన్స్కువంకకు రష్యనుల పురోగమనము అనుకొన్నంత వడిగా కొనసాగుటకు వీలులేకపోవచ్చును.

ఉత్తరమున న్యూగర్ నది దగ్గరనుండి దక్షిణమున క్రామీవరకును గల ప్రదేశమునుమీదుగా ఓరెలునుండి పారిపోవు తమ దారికి అడ్డపడకుండ రష్యనులను నిరోధించుటకు గాను జర్మనులు తీవ్రముగా పోరుచున్నారు. ఓటమి పొంది తిరోగమనము సాగించు ఈ జర్మను సేనలకు సోవియటు సేనలవల్ల కలుగుబాధలు చాలవన్నట్లుగా సోవియటు విమానములను కుంభవృష్టిగా బాంబులు కురిపించుచున్నవి. అందువల్ల వారికి కలిగిన నష్టము అపరిమితము.

ఓరెల్-బ్రియాన్స్కు మార్గమునగల కారాచేవులోని శత్రుస్థావరములను మందుగుండు సామగ్రితో నిండియున్న రైళ్లను బాంబులఫలితంగా ధ్వంసమైనవి. శత్రువిమానాశ్రయములు కొన్ని బాంబుఘాతములవల్ల గొప్పనష్టమునకు గురియయ్యెను.

రష్యన్ యుద్ధతంత్రం

రష్యనులు [illegible] సేనలకన్న అధికమగు సైన్యమును ఆయుధసంఖ్యాకమును ఫిరంగులను ఓరెలవద్ద [illegible] కరించు తంత్రము నవలంబించి విజయము సాధించిరని రాయిటరు ప్రత్యేక విలేఖరి వివరించుచున్నాడు.

(4..వ పేజి చూడుడు)

32 రోజులకు మూండా పతనం

పసిఫికులో కొత్త యుద్ధరంగాలు

లండను, ఆగస్టు 6:—

సొలమన్ దీవుల కూటమిలో న్యూజార్జియా దీవిలోని మూండా విమానాశ్రయమును ఇన్నాళ్లు తీవ్రయుద్ధము జరిపి అమెరికనులు చివరకు స్వాధీనపరచుకొనిరని మిత్రమండలి ప్రకటనద్వారా తెలియవచ్చినది.

1671 మంది జపానువారి మరణము

1671 మంది జపానుసైనికులు మృతిపొందిట్లు లెక్కతేలెను. అమెరికను సైనికనష్టమును ఇంకను నెగ్గించలేదు. దక్షిణ పసిఫిక్ ప్రాంతమున అతి ముఖ్యమైన శత్రువిమానాశ్రయములలో ఇది యొకటి. దీనిని పట్టుకొనుటకు గాను 32 రోజులనుండి యుద్ధము కొనసాగెను.

మూండా ప్రాముఖ్యం

మూండాలో ఆ అమెరికను విమానములు ఇక నెలకొనగలవు అనగా న్యూజిలాండులోని రాబాలుకు ఇప్పటికన్న 200 మైళ్ల సమీపమున నుండగలవు. గొప్ప ప్రాముఖ్యముగల శత్రుకేంద్రమగు రాబాలు పై ఇప్పటికన్న తరుచుగా బాంబులు వేయుటకు వీలుండును. సొలమను దీవులలో శత్రువుకు గల ముఖ్యస్థావరములపైన గూడ ఇక్కడనుండి బయలుదేరి దాడి జరుపుటకు చాలా అనుకూలముగా నుండును.

మూండానుండి శత్రువిమానము లింతవరకు గ్వడాలు కనాయలోని అమెరికను విమానాశ్రయములపైకి వచ్చుచుండెను. ఇప్పుడా భయము తీరిపోయినది.

మూండాకొరకు యుద్ధము జరుపుటలో అమెరికనులు చాలా కఠిన పరిస్థితుల నెదుర్కొనిరి. వాతావరణము ప్రతికూలముగా నుండెను. భూమి, సుగమముగా లేకుండెను. జపానువారు రక్షణలను చాలా తంత్రముగా నిర్మించిరి. గ్వడాలకనారు బ్యూనాలలో కనబరచిన చాకచక్యమునంతను ఇచ్చటను కనబరచిరి. అందువల్ల అమెరికనులకు అలస్యము అనివార్యమయ్యెను.

అమెరికను పురోగమనం

మూండాను పట్టుకొంటిమిగదా అని ఒక్కక్షణమైనను అమెరికనులు విశ్రాంతి తీసికొనుటలేదు. ఆరుమైళ్లదూరమున గల ప్రక్కదీవియగు కొలంబంగరాలోని విలా విమానాశ్రయమును వశపరచుకొను సంకల్పముతో అటువైపు ముందుకు పోవుచున్నారు. దారిలో రెండు దీవుల మధ్యనున్న సన్నని సముద్రశాఖను దాటవలెను. ఈ సముద్రములో అమెరికను యుద్ధనావలు తిరుగుచున్నవి. శత్రువుల బోట్లను ముంచివేయుచున్నవి. కొలంబంగరాలో విలా చుట్టుప్రక్కల స్థలములన్నియు ఇదివరకే బాంబు నిహతమగుటచేత ఆదీవిలో విలాకు సప్లయిలు తీసికొనివచ్చు మార్గము పాడైనది. కొలంబంగరారక్షణకొరకు జపాను కొత్త యుద్ధనావలను పంపెన, వాటిని అమెరికనులు ముంచివేయుటకు యత్నించు జపాను తన నౌకాదళమును పంపనిచో ఇప్పటి విలా విమానాశ్రయము త్వరలోనే అమెరికను వాస్తవతమగును నిశ్చయము.



నైబుతి పసిఫికులో క్రొత్త యుద్ధరంగములు?

లండను, ఆగస్టు 6:—

వైరృతి పసిఫికు ప్రాంతమున క్రొత్త చోట్లలో జపానువారితో మిత్రమండలి యుద్ధము ప్రారంభించుననియు, అందుకు పలయు మిత్రనౌకాదళమును, సైన్యమును, వైమానికులను తీరవేయుట నావలను సిద్ధముగా నున్నవనియు అలెగ్జాండరు వాండిలిస్టీవాని, విలేఖరులతో చెప్పెను.

విండ్సరుప్రభువుకు నూతనోద్యోగమా?

ఆస్ట్రేలియా గవర్నరుజనరలువదవి

మెల్బోర్న్, ఆగస్టు 6:—

ఆస్ట్రేలియాకు క్రొత్త గవర్నరుజనరలుగా విండ్సర్ప్రభువు నియమింపబడవచ్చునని కొన్ని వార్తలను గూర్చి ప్రస్తావించుచు ఆస్ట్రేలియా ప్రధానియగు కర్టిను గారిట్లు చెప్పిరి: ప్రస్తుతం ఆస్ట్రేలియాగవర్నరుగానున్న గౌరీ ప్రభువు గారి అధికారపదవి గడువు యీ సంవత్సరాంతంతో ముగియును. వారి యనంతరము ఎవరు నియమింపబడుదురనే విషయమై గవర్నమెంటువారింకను ఆలోచించలేదు.

గౌరీప్రభువుగారితర్వాత గవర్నరు జనరలుగా ఎవరు నియమింపబడ వలెననే విషయము కొంతకాలంవరకు చర్చింపబడెదు అని రాయిటరు ప్రతినిధికి తెలియుచున్నది.

ట్రాయినావద్ద తీవ్రయుద్ధం

మిత్రసేనలు గెజ్లియానోను ఆక్రమించెను

లండను, ఆగస్టు 6:—

సిసిలీలో మిత్రసేనలు గెజ్లియానోను ఆక్రమించెను. ఇది ట్రాయినాకు 6 మైళ్ల దూరంలో ఆగ్నేయంగా ఉన్నది.

ఆగస్టు 5 తేదీ ఉదయం 10-15 గం॥కు కటానియా పేమరతుగా లొంగిపోవుటకు ఒప్పుకొనెను. అందుకు బ్రిటిషు అష్టమ సైన్యంలోని ఒక బ్రిగేడీరు అంగీకరించెను.

అమెరికను సేనయున్నూ బ్రిటిష్ సేనయున్నూ మెస్సీనాకు 50 మైళ్లదూరంలో ఉన్నది. మిత్రవిమానాలు మెస్సీనారేవుపై చిన్న శత్రుసావలను పెక్కింటిని ముంచివేసెను శత్రుసేనల రక్షణమీద చాలా మిత్రవిమానదాడులు జరిగెను. ఈ విమానదాడులలో 8 మిత్రవిమానాలు కన్పించుటలేదు.

మిత్రసేనలు కటానియాలోను మిస్టరుబ్లాంకోలోను ప్రవేశించినవైనా సిమెటో నదిమీదుగా పోయి పాటెర్నోను కూడా పట్టుకొనెను.

సెంటూరైప్ వద్దను రిగాల్బాట్రో వద్దను మిత్రసేనలు క్రమక్రమంగా ముందుకు పోవుచున్నవి.

ట్రాయినావద్ద పోరాటం

అమెరికను 7 వ సేన ముందంజ వేయుచున్నదోట అనగా ట్రాయినా ప్రాంతం చుట్టూ శత్రువులు తీవ్రంగా వదిలించి పోరాడుచున్నారు. అచట శత్రుసేనలన వెనకకు త్రోసి జేసి గెజ్లియానో అను పట్టణమును మిత్రసేనలు ఆక్రమించెను. సముద్రతీరమందలి యుద్ధనావలన్నీ మనవాలున్నూ కొంతముట్టడి సాగించుచుండుటవల్ల అమెరికను 7 వ సైన్యం కోస్తాప్రాంతంలో మరొక రెండుమూడు మైళ్లు ముందుకు పోయెను. ట్రాయినావద్దకూడా మిత్రసేనలు క్రమంగా ముందుకు పోవుచునే యున్నవి.

కెనడాసేన ఆడ్రానోమీదకు దండెత్తుచున్నది. అవి రిగాల్బాటోకొన్ని మైళ్లు దూరముగా ఉన్నది. ఆడ్రానోనుంచి 3 రస్తాలు త్రిశూలమువలె చీలిపోవుచున్నవి.

మెస్సీనామీద మిత్రవిమానదాడి

సరుపారంనాడు మెస్సీనామీద మిత్రవిమానదాడి జరిగినప్పుడు శత్రువిమానాలు ఎదిరించలేదు.

నిన్న మిరాజోమీద మిత్రవిమానదాడి జరిగినప్పుడు శత్రువుల తాలూకు 2 జంవిమానాలున్నూ, 14 నావలున్నూ 200 అడుగుల నిడివిగల రెండు నావలున్నూ ముంచివేయబడెను.

సిసిలీ యుద్ధంలో శత్రువుల కీడ అశలేదు

సిసిలీలోని శత్రుసేనలస్థితి మాస్తే శత్రువులకు ఆశ వదలుకోవలసినదే యన్నట్లుగానుంటి. కాని, జర్మనుసేనలు ఏకమంత్రంగా ఉత్తర సముద్రతీర ప్రాంతానికి పారిపోవునన్నట్లుగా నిదర్శనము లేమీ కన్పించుటలేదు. కాని, ట్రాయినావద్ద మిత్రసేనలు ట్రాయినాను చుట్టుముట్టి ముందుకుపోయే మార్గాలు అంతకంతకు ఎక్కువగుచున్నవి. అందువల్ల శత్రుసేన లిక అక్కడ స్థిరంగా ఉండలేవు. ట్రాయినావద్ద అతిభీకరమైన ఘోరమైన యుద్ధం జరుగుచుండి. అచట శత్రుసేనల దుర్గ ప్రదేశాలను ఛేదించుటకై ఒక్కొక్క జనము ముందుకు సాగిపోవుటకై మిత్రసేనలు తీవ్రముగా పోరాడుచున్నవి. ఇంత భీకర యుద్ధము సిసిలీలో ఇంతవరకు జరుగలేదు.

సిసిలీలోని విమానాశ్రయాలలో శత్రువులు 800 విమానాలను విడిచిపెట్టి వెనుకకు పారిపోయిరి.

బర్మాలో జపానుసేన హెచ్చింపబడుచున్నది

మిత్రమండలి దండయాత్రకు ముందుగా శత్రుసన్నాహం

చుంకింగు, ఆగస్టు 6:—

నేటి సాయంకాలం చైనా సైనికశాఖా ప్రతినిధి యొకరు పత్రికా ప్రతినిధులతో ఇట్లు చెప్పిరి:—

వర్షాకాలం ముగియగానే మిత్రసేనలు దండయాత్ర సాగించునని యెంచి ముందుగానే బర్మాలో జపానువారు తమసేనల వృద్ధిచేయుచున్నారు.

ఆక్సిసు నాయకుల కాశ్రయము

స్విజర్లాండు తన హక్కులను వదలుకొనదు

బర్న్, ఆగస్టు 6:—

ముసోలినీ టోజో హిట్లరు మొదలగు ఆక్సిసునాయకులు పారిపోయివచ్చిన తటస్థ దేశములు వారికి ఆశ్రయమిస్తారాదని మిత్రదేశములు పంపినలేఖలను స్విజర్లాండు ఫెడరల్ కౌన్సిలు పరిశీలించినది. ఒకరికు ఆశ్రయ మిచ్చువిషయమున స్వతంత్రదేశమగు స్విజర్లాండు, తనకుగల హక్కునుతన ప్రజల క్షేమమును కనుగుణముగా ఏ విధముగా చెలాయించుట మంచిదో నిర్ణయించి ఆ విధముగా చెలాయించవలెనని ఫెడరల్ కౌన్సిలు తీర్మానించెను.

జర్మనీ ఇటలీ విదేశాంగమంత్రులసమావేశం

న్యూయార్కు, ఆగస్టు 7:—

జర్మనీ విదేశాంగమంత్రియగు రిబ్బన్‌ట్రాపుగారును ఇటలీ విదేశాంగ మంత్రియగు గారిస్లియానోగారును ఉత్తర ఇటలీలో ఒకచోట కలసికొని సంప్రతింపులు జరిపిరని స్విజర్లాండు నుండి అమెరికను వార్తాసంఘమునకు వార్త వచ్చినది.

రోము నగరంపై తిరిగి బాంబులు వేయబడును

లండను, ఆగస్టు 6:—

వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోవుటవల్లనే గత బుధవారంరాత్రి రోమునగరం మీద మిత్రవిమానాలు దాడి చేయలేక బాంబులు వేయలేదని ఉత్తరాఫ్రికాలోని మిత్రపైనిక కార్యాలయాధికారులు తెలియజేయుచున్నారు. వీలైనంత త్వరలోనే రోమునగరంమీద తిరిగి మిత్రవిమానదాడి జరుగునని వారు తెలియజేసిరి.

కాంగ్రెసు వారు ప్రభుత్వం నడపాలి

గాంధిమహాత్ముడు శాంతి సంధాత

కాంగ్లీ, ఆగస్టు 6:—

కాంగ్లీ సభలో రైటుహానరబులు వి. ఎస్. శ్రీనివాసశాస్త్రిగారిలాగు చెప్పారు:—

కాంగ్రెసువారు రాష్ట్రాలలో మళ్లీ ప్రభుత్వాధికారమును వశపరుచుకోవడం ముఖ్యతమం.

సంధిసభలో భారతప్రజల ప్రతినిధులుకూడా ముఖ్యంగా పాల్గొనవలెను. అన్ని దేశాలవారికిన్ని సమాధానమును కలిగించడంలో గాంధిమహాత్మునకుగల సామర్థ్యం మరెవ్వరికీ లేదు. ఇటువైపు ప్రపంచంలో యెన్నటికీ కూడా మళ్లీ యుద్ధాలు జరుగకుండా చేసేందుకు గాంధిమహాత్ముడు సర్వశక్తులను వినియోగిస్తాడు. సంధిసభకు వచ్చినవారందరున్ను భారతీయవిజ్ఞానమును సాగరకతను సమగ్రంగా తెలుసుకొనేలాగు చేయగలవాడు గాంధిమహాత్ముడొక్కడే. గనక యీ విషయంలో గాంధిమహాత్ముడు భారతప్రజల ప్రతినిధిగా వుండడం ముఖ్యావసరం.

బొంబాయిలో గాంధి పరిషత్తు

బొంబాయి, ఆగస్టు 6:—

బొంబాయిలో గాంధి పరిషత్తు అనే పేరుతో ఒక పరిషత్తును యేర్పరుస్తారు. దీని స్థిరమైన ఆగ్యతలుగా వుండడానికి కె. ఎం. మున్షీగారు అంగీకరించారు. స్వతంత్రభారతం అనే గ్రంథమును వ్రాసిన వై. జి. కృష్ణమూర్తిగారే యీ వుద్యమమును ప్రారంభించారు. వీరే యీపరిషత్తుకు కార్యదర్శిగావుంటారు. గాంధిమహాత్ముడు బోధించిన తత్వార్థమునకున్ను యితర పుణ్యపురుషులకున్ను ప్రపంచంలో యిప్పుడేర్పడిన సమస్యల కనుగుణముగా వ్యాఖ్యానము చెయ్యవలసున్ను యీ విషయములో ఆ సక్తి కలిగియున్న వ్యక్తులతోను సంస్థలతోను సంబంధమును కలిగి వుండవలసున్ను తమ ముఖ్యాశయములని యీ పరిషత్తువారు ప్రకటించారు.

సి ఆర్. కాంప్పుగారి అరెస్టు

నాగపూరు, ఆగస్టు 6:—

బెంగాలు నాగపూరు రైల్వే కార్మికసంఘం అధ్యక్షులున్ను మధ్యభారతరాష్ట్రీయకాంగ్రెసు పార్లమెంటరీపార్టీ కార్యదర్శియున్ను అయిన వి. ఆర్. కాంప్పుగారిని యీనాళ మధ్యాహ్నం పోలీసువారు నాగపూరులో డి. ర. చట్టం 129 వ సెక్షను ప్రకారం అరెస్టు చేశారు.

for QUALITY COFFEE
Consult:-Planters Coffee Propaganda, Guntur and Branches.

అంట్లు, విత్తనములు

గ్యారంటీ పూలు విత్తనములు
ఇండియన్ కూరగాయ విత్తనములు 30 ప్యాకెట్లు రు. 4-8-0 డబ్బు ముందుగా పంపుకొనుడు. జి రాయల్ సీడ్ కంపెనీ, అలమూరు, బెంగుళూరు.

ప్రకటన

హెడ్ వర్క్సు ఫిట్టరుగా రు 20-8/2/35 ల స్కేలుమీద గాని, మోటర్ మెకానిక్‌గా రు 30-8/2-45 ల స్కేలుమీదగాని ఒక సంవత్సర కాలము యీ మునిసిపాలిటీ వాటర్ వర్క్సు డిపార్టుమెంటులో పనిచేయుటకు దరిమిలా సవరణ చేయబడిన 21-9-1932 జి. ఒ. నం. 3750, L. & M. ప్రకారము యోగ్యతలుకల హెడ్ వర్క్సు ఫిట్టర్‌ల వద్దనుంచి దరఖాస్తులు కోరబడుచున్నవి.

దరఖాస్తు ఫారములు ఫారము 1 కి రు 0-8-0 లు రొక్కము చెల్లించి ఈ క్రింద సంతకము కలవారివద్ద తీసికొనవచ్చును.

తుడిచిపెట్టుట తే 2-8-43 | (సం) పి. ఎస్. వాసుదేవన్, కమీషనరు.

జ్యోతిషము

5 ప్రశ్నలు వ్రాసి కవరులో యుంచి సీస్లువేసి పంపిన దేవీమహిమచే ఫలితములు వ్రాసి మీసీల్ కవరుసహా పంపుటకు రు 1/8/- సంగీర ఫలితం సెలవారీ రు 1/12/-.
పండిత సేమాని సోమేశంశర్మ, కాకినాడ.

జాతక ఫలములు:

జనన తేది, జననకాల ఘడియలు, ప్రస్తుత వయస్సుతో 2 అరచేతుల ముద్రలు పంపినచో జాతకుని ఆయురారోగ్యములు; కళత్రసుఖము, సంతానము, ఉద్యోగము మొదలగు 24 ఫలములు వ్రాసి రు 2-4-0 లకు వి. పి. గా పంపెదము. 5 ప్రశ్నలకుగాని, 1 సం॥వరకు మాసవారీ ఫలములకుగాని రు 1-4-0 అగును.
ఆకెళ్ల వేంకటశాస్త్రి, గోపాలపురము, (వయా) తణుకు, తూర్పుగోదావరిజిల్లా.

"వీనస్" ప్రఖ్యాతి లోనున్న ఇది కడుపులోపల మంటలకు నుప్పు, పుదుర్వాసము గల తేన్పు, గ్రహణాంతి, పక్షవాతమైన రోగులు, మొదలగు వారికి. వెల రూ. 3/-
"స్టోయిట" ఇది వక్షస్థలము, అపరజము, శ్రమపునొప్పి, యితర కడుపు వ్యాధుల నివృత్తినివారిస్తుంది. మూడు రోజులలో గుణమగును. అద్భుత శక్తి గలది. వెల రూ. 3/-
సపోలబార్డ్ ప్రత్యేకము: ఉత్తరములు ఇంగ్లీషులో వ్రాయవలయును.
ATHRAYA & CO.,
Thyagarayanagar, Madras.

కర్పూరారిష్ట

అంటువ్యాధుల రోజులలో, కలరా, అజీర్ణానికి ప్రశస్తమైన ఔషధం.
వెల రు. 0-12-0. పోస్టేజి రు. 0-9-0.

కస్తూరి - కల్ప - రసాయనం

కస్తూరికలిసిన, ఔషధం. టైఫస్, టైఫాయిడ్, ఉష్ణము, స్మారకము తప్పట, మూర్ఛలు మొదలగువాటికి ప్రశస్తమైనది.
వెల రు. 1-8-0. పోస్టేజి రు. 0-9-0.

KAVIRAJ
N. N. SEN & CO., LTD.,
AYURVEDIC, CHEMISTS, DRUGGISTS & PHYSICIANS,
18/1&19, Lower Chitpur Road, CALCUTTA.

ఆతంకనిగ్రహ మాత్రలు

సేవించి మీ యౌవనమును, సత్తువను, జీవశక్తిని కాపాడుకొనుడు. అర్ధశతాబ్దముకు మించి ప్రఖ్యాతిబడసిన ప్రశస్తమైన బలవర్ధకౌషధము. 32 మాత్రల బాక్సు రూ. 1-0-0.
ఆతంకనిగ్రహ ఫార్మసీ
26, ఖాజీస్ట్రీట్, మద్రాసు.
ఏజెంట్లు:-శ్రీనివాస మెడికల్ స్టోర్స్, బెజవాడ. రాధాకృష్ణ మెడికల్ స్టోర్స్, ఏలూరు. ఆనంద ఫార్మసీ, మచిలీపట్టణము. ఆర్. [illegible]

కంటులపంచాంగం

స్వభాను సం॥ శ్రావణ శు॥ సప్తమి
1943 సం॥ ఆగస్టు 8 ఆదివారం
ఆ॥ స సా 5-12 స్వాతి రా 1-18 శేషం వర్జ్యం ఉ 8-17 కు.
శు॥ అష్టమి ఆగస్టు 9 సోమవారం
సో॥ అ సా 4-31 విశా రా 1-18 వర్జ్యం ఉ 6-58 ల 8-32 కు.



ఆంధ్రపత్రిక
స్వభాను సం॥ శ్రావణ శు॥ షష్ఠి
శనివారము

రష్యాలో నాజీ పరాజయాలు

నాజీ సేనలకు ప్రస్తుతము, రష్యాయే ఇంకను ప్రధానరంగముగ నున్నది. సిసిలీయందు గూడ జర్మనుసేనలు పోరాడుచున్నను అచట వాని సంఖ్య చాల తక్కువ. మిగిలిన ఆక్రమిత ప్రాంతములయందు జర్మనుసేనలు రక్షణసన్నాహముల యందు నిమగ్నమైయున్నవి గాని, ఆప్రాంతము లింకను యుద్ధరంగముగ మారలేదు. అందుచే, తమ ప్రధానరంగ మగు రష్యాయందైనను నాజీసేనలీవత్సరమున, కొన్ని విజయముల సాధించుట కెత్నించెద రని మిత్రనాయకులు తలంచిరి. రష్యాయందు జర్మనుల సంరంభమునకు వేసవియే అనుకూల మగు తరుణము. ఇంతవరకును జర్మను విజయము లన్నియు వేసవినెలముందే సాధింపబడెను. శీతకాలమున జర్మనులు తిరోగమనమునకే సిద్ధపడుచుండిరి గాని, విజయములు నవుమను ఆశించి యుండలేదు. అందుచే, ఈ వత్సరము జర్మనులే మైన రష్యాయందు తమ స్థితి అభివృద్ధిపరచుకొన దలచినయెడల వేసవియందే ప్రయత్నించవలసినది. కాని, గత మూడు నాల్గువారములలో ఓరెలు ప్రాంతమున నాజీసేనల పరాజయమును గాంచినయెడల, రష్యాలో గూడ జర్మను సైనికబలము శిథిలమై వారి విజయములకు స్వస్తియైనదా యను లనుమానము గలుగనారంభించెను.

ఓరెలు నగరము మధ్యరంగమున జర్మను శ్రేణుల కాయువుపట్టు. ఇది రెండు వత్సరముల క్రింద నాజీసేనల మొదటి సంరంభముననే జర్మను స్వాధీనమైనది. అప్పటినుండియు, నాజీలీ నగరమును దుర్భేద్యమగు దుర్గముగ నొనర్చుకొని, ఆప్రాంతమున తమ ప్రధాన సైనిక కేంద్రముగ నుపయోగించుకొనుచుండిరి. గత శీతకాలమున రష్యనులు ఓరెలుకు ఉత్తరముగా టులాప్రాంతమునను దక్షిణమున కర్స్కుప్రాంతమునను పడమరగ లోనికి చాలవరకు చొచ్చుకొని పోయిరి గాని, మధ్యనున్న ఓరెలును మాత్రము పట్టుకొనజాలక పోయిరి. ఓరెలు నుండి నాజీసేనలు ఉత్తరముగ గాని దక్షిణముగ గాని అకస్మిగముగ విజృంభించిన యెడల, ఆ ప్రాంతములలో పురోగమించి యున్న సోవియటు నివహముల స్థితి ప్రమాదకరమయ్యెడి ది. అందుచే శత్రుస్వాధీనమునున్న ఓరెలు దుర్గమును రష్యను లెప్పుడును ప్రయత్నించి బలముగ పరిగణించుచుండిరి.

సోవియటు సేనలిపుడు ఓరెల్ దుర్గము నాక్రమించుటవలన నాప్రమాదము తొలగుటయె గాక, కర్స్కు ప్రాంతమునుండి బ్రియాన్స్కుమీదుగా స్మాలెన్స్కు వరకును గల మధ్యరంగమున రష్యనులస్థితి చాలవరకు బలపడినవి. మాస్కో నగరమును దరిజేరుటకైన శత్రువులకు సాధ్యము గాకుండ జేయబడెను. సోవియటు సేనలీసందర్భమున ఓరెలు దుర్గమును చుట్టుముట్టుటకు పన్నిన వ్యూహము ఫలించినయెడల, స్టాలిన్‌గ్రాడువలెనే ఓరెలునందు గూడ లక్షలకొలది నాజీసేనహతమై లొంగిపోవలసి వచ్చెడిది. అదృష్టవశమున, నాజీసేనలలో చాలభాగము పురిత్రాడు బిగియకముందే, ఓరెలును వదలి తప్పించుకొని పోయినవి. కాని ఓరెలునందుగూడ అట్టి విపత్తు సంభవించియున్నచో, జర్మను ప్రజల ధృతి కూడ చాలవరకు తూలిపోయెడిది.

ఇపుడైనను, రష్యాయందు నాజీసేనల స్థితి అంత నిరపాయకరముగ లేదు. ఓరెలునుండి ఉపసంహరించుకొనిన నాజీసేనలు బ్రియాన్స్కు వద్ద నిలువగల్గిన యెడల, స్మాలెన్స్కునుండి బైలోగరాడ్ వరకును గల జర్మనుసైనికపంక్తి కొంతవరకు ఎలద్రొక్కుకొనుట కవకాశముండెడిది. కాని సోవియటు సేనలు ఓరెలు నాక్రమించిన కొలది గంటలలోపునే దక్షిణముగ గూడ విజృంభించి బైలోగరాడ్‌నగరము నాక్రమించినది. ఈ నగరము, దక్షిణమున జర్మను రక్షణ కేంద్రమగు కార్కోవ్‌సకమునగల, వెలుపలి రక్షణదుర్గముగ నున్నది. ఆ నగరమును స్వాధీనపరచుకొనిన పిమ్మట రష్యను లిక్కార్కోవు నగరముపైకే విజృంభించుట నిశ్చయము. దానితో, డానెట్జునదీ ప్రాంతమునను తూర్పు యుక్రెయిన్‌నందును గల్గు జర్మను వాహినులకు గూడ ప్రమాదము నన్నిహితమగును. ఈ రంగములయందలి నాజీబలములు ప్రస్తుతము రష్యను పురోగమనమును తీవ్రముగనే నిరోధించుచున్నను, తాముగ నెక్కడనుముందునకు పోగల్గుటలేదు. వీనివలన, నాజీలకు రష్యాయందగూడ దెబ్బతీయ గల శక్తిపోయిందని స్పష్టపడును. అట్టి శక్తిలేనిది, విజయము అసాధ్యము. కనుక, నాజీలీరంగమున గూడ విజయాశ వదలి, రష్యను ఒత్తిడినిబట్టి క్రమముగ వెనుకకు ఉపసంహరించుట తప్ప గత్యంతరముండదు. ఇక ఆంగ్లో-అమెరికను బలములు ఐరోపాలో కొత్తరంగము ప్రారంభించిన యెడల, రష్యాయందీ మాత్రము నిలచుట గూడ నాజీలకు దుస్సాధ్యమగును.

ఢిల్లీ విశ్వవిద్యాలయంలో ముస్లిముల ప్రాతినిధ్యం

భారత శాసనసభలో చర్చ

న్యూఢిల్లీ, ఆగస్టు 6:—

ఢిల్లీ విశ్వవిద్యాలయ పాలకవర్గమునను యూనివర్సిటీ సంస్థలలోను ముస్లిముల ప్రాతినిధ్యము ఎక్కువచేసే యత్నమును ముస్లిము లీగ్ పార్టీవారు సాగిస్తూ ముస్లిం నాణిజ్య సంఘాధ్యక్షుని ఢిల్లీ యూనివర్సిటీ పాలకవర్గమున చేర్చుకోవాలని ఆ యూనివర్సిటీ సవరణ బిల్లు అసెంబ్లీలో చర్చకు వచ్చినపుడు గులాం సర్వర్ రంగ్ గారు ఒక ప్రతిపాదన గావించిరి.

ఈ సవరణపై ఓటు తీసుకోబడగా సవరణ వెగ్గెను. శ్రీ జమ్నాదాస్ మెహతాగారొక్కరే ప్రతికూలముగా ఓటుచేసిరి. ప్రభుత్వసభ్యులు తటస్థులుగా నుండిరి.

ఢిల్లీ యూనివర్సిటీ సవరణ బిల్లును అసెంబ్లీ సామ్యమైనంత తొందరగా చర్చించెను. సాయంత్రం అసెంబ్లీసభ ముగిసినపుడు బిల్లుచర్చ పూర్తికాలేదు.

భారతదేశంలో పశువులవధ

పశుసంపద క్షీణించుటవల్ల దేశానికి కలుగుచున్న నష్టం

ప్రభుత్వపు అలసత్వము-నేటుకౌన్సిలు సభ్యుల తీవ్రవిమర్శలు

న్యూఢిల్లీ, ఆగస్టు 6:—

దేశరక్షణ శాఖలకు కావలసిన మాంసమును అమెరికా (ఫం॥ రా॥ మలు, ఆస్ట్రేలియా లనుండి దిగుమతిచేయవలెననియు, వ్యవసాయదార్లకు తక్కువధరలకు పశువులను సప్లయిచేసి, ఎక్కువ ఆహారము పండించు ఉద్యమమును ప్రోత్సహించుటకు గాను పరిసర దేశములనుండి పశువులను దిగుమతిచేయవలెనని కోరుచు హుస్సేన్ ఇమామ్ గారు ప్రతిపాదించిన తీర్మానమును నేడు స్టేట్ కౌన్సిలువారు చర్చించిరి.

హుస్సేన్ ఇమామ్‌గారి ప్రతిపాదనము

తీర్మానమును ప్రతిపాదించుచు హుస్సేన్ ఇమామ్‌గారిట్లు చెప్పిరి:—

భారతదేశమునందలి విదేశసైనికులు, యుద్ధఖైదీలు మాంసమును విశేషముగా భక్షించుచున్నారు. ఈ తీర్మాన ప్రతిపాదనమున కిదియే ముఖ్యకారణము. ఇప్పుడు వధింపబడుచున్న పశువులసంఖ్య శాంతిసమయసంఖ్యకంటె 5 రెట్లు పెరిగినది. అదిగాక, శాంతిసమయములో అదనముగా నున్న పశువులుమాత్రమే వధింపబడుచుండెను. ఇప్పుడు మంచి ధరలుపెట్టి ఉత్తమమైన పశువులను కొని ఆహారమునకై వధించుచున్నారు. ఇందువలన వ్యవసాయదార్లకు నష్టము కలుగుట మాత్రమే గాక భారతదేశ మందంతట నెయ్యి, పాలు కరవైనవి. గత సంవత్సరము ఈ దేశములో 2,76,000 పశువులు వధింపబడెను. పశువధ హేయమైనదని భారతదేశ ప్రజలలో నత్యధికసంఖ్యాకులు తలచుచున్నారు, పదేండ్లకు లోబడిన పాడియావులను, చూడి ఆవులను, ఎద్దులను చంపరాదని ప్రభుత్వమువారు గావించియుండిన ఉత్తరువులు పశువులను వధించువారు పాటింపకుండిరి. ఈ విధముగా దేశములో పశువధ జరుగుచున్న యెడల ఎక్కువ ఆహారము పండించు ఉద్యమమును కొనసాగింప వీలులేదు. కనుక స్థితిగతులను చక్కజేయుటకై అమెరికా, ఆస్ట్రేలియాలనుండి మాంసమును దిగుమతి చేసికొనవలెను. సైనికుల ఉపయోగార్థమై పాలుగూడ ఆ దేశములనుండి తెప్పించవలెను. పరిసర దేశములనుండి పశువులను తెప్పించుకొనవలెను.

ప్రతిపాదనలో ముఖ్యాంశములు

ఆర్. బి. మెహతాగారు బీహారువంటి స్థితిగతులను వివరించి ఇట్లు చెప్పిరి:—

ఎద్దులజత ఖరీదు 3 రెట్లు పెరిగినది. ఎక్కువ ఆహారము పండించు ఉద్యమములవంటి ఉద్యమములు నిష్ప్రయోజనములు. ఎందుకనగా, భూమి, పశువులు, నిత్తనములు, కొనుటకు ద్రవ్యమున్నచో యెక్కువ పంట పండించుటకు వ్యవసాయదార్లు సర్వప్రయత్నములు గావింతురు. రవాణా నాటలకు సంబంధించిన విషయములు నాకు తెలియవు. ఐనను, ఇందువిషయమై ప్రభుత్వమువారు తమ చేతనైన దంతయు చేసెదరని ఆశించుచున్నాను.

లాలారామశరణదాసుగారు

మాట్లాడుతు పశువధలేని జిల్లాలలో పశువధ ప్రారంభమయ్యెననియు, కత్తిలేని నెయ్యి మత సంస్కారములకు గూడ లభించుట లేదనియు చెప్పెను.

సప్రూగారి సూచన

పి. ఎన్. సప్రూగారిట్లు చెప్పిరి:—

ఎక్కువ ఆహారము పండించు దృష్టితో శాలోచించినను, భారతీయులకు పుష్టికరమగు ఆహారము లభింపజేయు దృష్టితో శాలోచించినను, ఈ తీర్మానము ముఖ్యమైనది. బర్మాపై దండయాత్ర ప్రారంభమైనంకా యెక్కువమంది విత్రమండలి సైనికులీదేశము వచ్చువప్పుడు యిప్పటికంటె యెక్కువ పశువులు కసాయివాని కత్తికెరయునను, కొగిలము పొదువుగా నాడుకొనవలెనను సాకున గత రెండు సంవత్సరములలో ఆరోగ్యశాఖ నివేదికను ప్రచురింపక పొవుట ఆక్షేపణీయము. ఆస్ట్రేలియా, అమెరికాలనుండి మాత్రమేగాక, ఆర్జెంటైనునుండి గూడ మనము దిగుమతి చేసికొనవచ్చును. రవాణాకు పూర్వయుకంటె యెక్కువ నౌకలు లభించుచున్నవని నమ్ముచున్నాను. సంకల్పమున్నచో సాధనోపాయములు దొరకకపోవు.

పండిత కుంజ్రూ

పండిత కుంజ్రూగారిట్లు చెప్పిరి:—

నాకు తెలిసినంతవరకు మంచిజాతి పశువుల సంఖ్యను వృద్ధిచేయుటకు ప్రభుత్వమువారేమియు చేయలేదు. ఇట్టి పశువులను వృద్ధిచేయుచో దేశములో నెయ్యి పాల సప్లయి హెచ్చును. పశువధ విషయమున గోరక్షణ సంఘ మనుండియు, ఆర్థికాభివృద్ధికై యేర్పడిన సంఘములు నుండియు, నాకనేక ఫిర్యాదులు వచ్చినవి. ఆ॥ సం॥ రాష్ట్రీయులు, ఆస్ట్రేలియా విశేషముగా మాంసవ్యాపారము చేయుచున్నవి. ఈ కారణముచేత భారత ప్రభుత్వంవారికి కావలసిన మాంసమును సరఫరాచేయుటలో మనము పడుచున్న కష్టము అవసరము లేకుండ నవి మాంసము సప్లయి చేయ వీలగును.

తీర్మానమును పాట్నా మహమ్మద్ హుస్సేన్, సర్ భూటాసింగు, సర్ హసాముద్దీన్ గారులు సమర్థించిరి. విదేశములనుండి పశువులను దిగుమతిచేసికొను సూచనను సర్ ఏ. పి. పాత్రోగారు రంగీకరింపలేదు. విదేశములనుండివచ్చిన వృషభములు ఈ దేశములో వృద్ధిపొందవని ఆయన చెప్పెను. భారతదేశమునందలి పశుగణముతోనే పశుసంపదను వృద్ధిచేయవలెనని ఆయనకోరెను.

సర్ జోగీంద్రసింగుగారి ప్రత్యుత్తరము

విద్య, ఆరోగ్య భూశాఖాసభ్యుడగు సర్ జోగీంద్రసింగుగారు ప్రత్యుత్తరమొసంగుచు నిట్లు చెప్పిరి:—

తీర్మానోద్దేశ్యముపట్ల అనగా, భారతదేశ పశుసంపదను రక్షింపవలెనను ఉద్దేశ్యముపట్ల నాకు సానుభూతికలదు. పది సంవత్సరములకు లోబడియున్న పాడి ఆవులను, చూడి ఆవులను, వృషభములను ఆహారమునకై చంపరాదని యిదివరకే ఇండియా ప్రభుత్వమువారు ఉత్తరువులు గావించియుండిరి. ఆ ఉత్తరువును యింకా కఠినతరముగా అమలుపరుచుటవలన మరియును విషయమును నేను విచారించెదను. ఇట్టి పశువులను మిలిటరీ వధ్యశాలలలో వధకై అంగీకరింపకుండా చూడవలెనని అధికారులకు తెలియజేసెదను. సివిల్ ప్రజలు సాధారణముగా మాంసమును వినియోగించుకొనుటకు సంబంధించిన విషయము రాష్ట్రీయ ప్రభుత్వాధికారముల క్రిందికి వచ్చును.

భారతప్రజలందరికిని పుష్టికరమగు ఆహారము లభించుటయావశ్యకము. భారతదేశమంటి దేశములో పాలు అన్నిటికంటె ముఖ్య ఆహారముగానున్నది. భారతదేశమందే పశువులమూలకంగా యిప్పుడు రోజుకు తలకు 8 ఔన్సులపాలు లభించుచున్నవి. వీనిలో తలకు 7 ఔన్సుల చొప్పున వినియోగముచున్నవి. న్యూజిలాండువంటి దేశములలో రోజుకు తలకు 245 ఔన్సులభించుచున్నవి. ఒకొక్కప్పుడు రోజుకు 56 ఔన్సుల చొప్పున వినియోగించుకొనుచున్నారు.

పశువులకొరత లేదు

భారతదేశములో పశువుల కొరతలేదు. కాని పశుగణాభివృద్ధి యెడల యిప్పటికంటె యెక్కువ శ్రద్ధ వహింపవలసిన అవసరమెంతేనియు కలదు. పశువులను బాగుగా మేపి, మంచి పశువులు జనింపునట్లుచేసి, పరికిరాని పశువులను లేకుండా చేయుచో యిప్పటికంటె మూడురెట్లు పాలు మనకు యెక్కువగా లభించుననుట నిశ్చయము. పశుసంరక్షణ తత్పరులగువారు తమ పశువుల సెన్నటికిని ఆహుతి చేసికొనజాలరను విషయమును స్పష్టపరుచుటకై నేనీ లెక్కలను తెలిపితిని. భారతదేశములో నున్నన్ని పశువులు మరేదేశములోను లేవు. ఈ దేశములో 20 కోట్లకు మించి పశువులకలవు. అనగా ప్రపంచమందలి పశువులన్నిటిలోను నాల్గవవంతు మనదేశములో నున్నవి. స్థితిగతులను మాశాఖవారు అత్యంత జాగరూకతతో కనిపెట్టియున్నారు. భయమునకు నిజమైన కారణము ప్రస్తుతము లేదు. తీర్మానములయందలి రెండు సలహాల విషయమై చర్యగైకొనవలసిన అవసరము కలుగలేదు. ఇట్టి అవసర మేర్పడుచో ఆహారశాఖ సభ్యుడు సలహాలను కడుంగడు జాగ్రత్తగా విచారించుననుట నిశ్చయము.

ఆరోగ్యశాఖవారి నివేదిక విషయమున ఒక్కమాట చెప్పదగియున్నది. 1940 సం॥పు నివేదిక ప్రచురింపబడినది. కాని తరువాతి నివేదికల ప్రచురణము ఆలస్యమైనది. భారతదేశములో ఆరోగ్యపరిస్థితులను గూర్చి విచారించుటకు నేనొక ఉపసంఘమును నియమించుచున్నాను. ఈ ఉపసంఘమునకు అధ్యక్షత వహించుటకు సర్ జోసెఫ్ భోరుగారు రంగీకరించిరి.

ఉపసంహరణ

సర్ జోగేంద్రసింగుగారి వాగ్దానమును పురస్కరించుకొని ప్రతిపాదకుడు తీర్మానము నుపసంహరించుకొనెను. సభ సోమవారమువరకు వాయిదాపడినది.

సెక్యూరిటీఖైదీల డిటెన్షను

న్యూఢిల్లీ, ఆగస్టు 6:—

నేడు స్టేట్ కౌన్సిలులో పండిత కుంజ్రూగారు సెక్యూరిటీఖైదీల డిటెన్షను గురించి ప్రశ్నించిరి. ఈ ప్రశ్నలకు ప్రత్యుత్తరము నుపసంహరించు హోం సెక్రటరీ కౌన్రాడ్ స్మిత్‌గారిట్లు చెప్పిరి:—

సెక్యూరిటీఖైదీల కుటుంబములకు అవసరమైనచో విషయము కేంద్ర ప్రభుత్వమువారెట్టి సంబంధనలను చేయియుండ చేరదు.

(4 వ పేజీ చూడుడు)

అసెంబ్లీలో ప్రశ్నలు:

సరకుకుగాను అడ్వాన్సులపై ఆంక్ష

ఆర్థికసభ్యుని హెచ్చరిక

న్యూఢిల్లీ, ఆగస్టు 6:—

కొన్ని నిర్ణీత సరకులకు ముందుగా అడ్వాన్సు సొమ్ము యిచ్చుటను నిషేధిస్తూ ప్రభుత్వంచేసిన కొత్త దేశరక్షణ నిబంధన విషయమై అసెంబ్లీలో అడుగబడిన ప్రశ్నలకు ఆర్థికసభ్యుడు ప్రశ్నోత్తర మొసగుతూ ఇలియను మార్కెట్‌వారి కొక హెచ్చరిక తెలిపిరి. ఆర్థికసభ్యుడు యిట్లు చెప్పెను. కొత్త నిబంధనక్రింద ఉత్తరవు ఏదియును యింతవరకు చేయలేదు. అట్టి అడ్వాన్సులను నిషేధించుటకు ప్రభుత్వము అధికారం తీసుకొన్నవెంటనే మార్కెటులో కలిగిన మార్పును గమనించితే ధర లెక్కువగా కుందుటకు చాలావరకు స్పెక్యులేషనే కారణమని విదితం కాగలదు. ఏ సరకులవిషయమైగాని అట్టి ఉత్తరవు చేయుటయే అవసరమైన యెడల స్పెక్యులేషను చేయకుండా వ్యాపారంచేసే వర్తకులకు కష్టముండునని తలచుటకు కారణము లేదు.

వస్తువు కొనట్టు లేనట్టి అడ్వాన్సులకు ప్రభుత్వము యీ ఆంక్షను వర్తింపజేయ నెంచియున్నదా అనే ప్రశ్నకు సర్ లెయిస్మాన్ గారు ప్రత్యుత్తర మిస్తూ అట్టిఉద్దేశ్యము ప్రస్తుతము లేదనియు, తరువాత ఎప్పుడైనా అలా ఉత్తరవు చేయవలసిన అవసరమస్తే ప్రభుత్వం పనదీయదనము చెప్పిరి.

ఈ కొత్తనిబంధన ప్రకటింపబడినమీదట అనేక సరకులధరలు కొంతతగ్గినవి. కాని బలియన్ వ్యాపారస్థులు జాగ్రత్తతో నడుచుకొంటే తప్ప ముప్పు తప్పించుకోలేరు.

జపాను వారిచేతులలో గల భారతీయ సైనికులగతి

దూర ప్రాచ్యమున యుద్ధసేవ చేస్తుండి. భారతీయ సైనికుల ఆఫీసర్ల సంఖ్య 78540 అయియుండెననియు వారిలో ఏడైనదో యింకా యింతవరకు తెలియలేదనియు యుద్ధకార్యదర్శి సి. యం. త్రివేదిగారు టోటోగారి ప్రశ్నకు ప్రత్యుత్తరమున తెలిపిరి. ఆఫీసర్లు 360 మంది వైస్రాయి కమిషను ఆఫీసర్లు 1487 మంది తక్కిన హోదావారు 71693 మంది యుండిరి. ఈ మొత్తంలో చాలామంది జపానువారి వద్ద ఖైదీలుగా నుండవచ్చును. కాని జపానువారు వారిదగ్గరనుండే ఖైదీల జాబితాలు యివ్వవలె నని కోరినట్లు [illegible] లేమెరకే విషయము [illegible] గా నున్నది.

వ. ఆ. పెగ్గింగు చట్టము

భారతీయుల అగచాట్లు

జోహన్సుబర్గు, ఆగస్టు 6:—

దక్షిణాఫ్రికాలో జోహన్సుబర్గులో వసపేటలో నివసిస్తున్న ప్రజలలో యూరోపియనులు కానివారి నందరిని అవేటలోనుంచి అధికారులు వెళ్లగొట్టకుండా ప్రజలను కాపాడదానికి ఈ మధ్యనే ఆ పేటలో నివసిస్తున్న ప్రజల సంఘమును యేర్పరిచారు. ఈ సంఘము సంయుక్త కార్యదర్శులైన కే. యి. ఎస్ పిళ్ళ, ఆర్. సి. ఆర్. పారెఖుగార్లు యిద్దరున్ను సంతకాలుచేసి నేడు యీ రీతిగా పత్రికా ప్రకటన చేశారు.

"పెగ్గింగుచట్టంయొక్క ఫలితంగా యీ పేటలో నివసిస్తున్నప్రజలలో యూరోపియనులకు తప్ప తక్కినప్రజల కందరికిన్ని త్వరలోనే తల దాచుకొనడానికి తావు లేకుండా పోతుంది. ఈ పేటలో నివసిస్తున్న కుటుంబాలలో చాలా కుటుంబాలవారు తమ యిళ్లను వదలిపోవాలని పోలీసువారు యిదివరకే నోటీసులను యిచ్చారు. ఒక భారతీయుడు యీ పుత్తరువును పుల్లఘింపాడని అతనికి 10 పౌనులజుర్మానా వేయడమె కాకుండా అతనిని యీ పేటలో అతనియింటిలోనుంచి వెళ్లగొట్టియ్యడంకూడా నెలరోజుల క్రితం జరిగింది.

1939 లో తాత్కాలిక (యింటీరియం) చట్టమును ఆమోదించినప్పుడు రక్షణ లేని తావులలో నివసిస్తున్నవారికి మినహాయింపులను యేర్పరిచారు. ఇప్పుడు పెగ్గింగు చట్టం ఆమోదించబడినందున ఆ మినహాయింపు తొలగిపోయింది. 1908 బంగారు చట్టం ప్రకారం చాలామంది మీద కేసులను కూడా చేశారు. ఇక్కడ యుద్ధ పరిస్థితులు యేర్పడినందున గృహవసతి మిక్కిలి తక్కువగా వున్నది. ఇటువంటి సమయములో ప్రజల కుటుంబములను తమ యిళ్లలో నుంచి వెళ్లగొట్టిన యెడల వారికి తలదాచు కోడానికి కూడా తావులేకుండా పోతుంది. వీరిలో కొన్ని కుటుంబాలవారు రుప్పయి యేళ్లనుంచి ఈ పేటలో నివసిస్తున్నారు.

క్షామనిధి

ఆంధ్రపత్రికా కార్యాలయానికి వచ్చిన విరాళాల వివరం

మద్రాసు, ఆగస్టు 7:—

నేడు అందిన మొత్తములు

పుల్లంపేట వసూళ్లు శ్రీ వి. వి. రామనుగారి ద్వారా	రు. 85-0-0
కాకరపర్రువసూళ్లు అణచిల్లి చిన వెంకటశాస్త్రిగారిద్వారా	రు. 2-1-6
చీరాలలోని ఆంధ్రరత్న ధర్మ పశాలయం	రు. 2-0-0
పుయ్యూరు వసూళ్లు పుయ్యూరులో క్షామనిధి వారణనిధి కార్యదర్శి ద్వారా	రు. 55-8-0
హిందూపురము ఆంధ్ర మహిళా మండలి అధ్యక్షురాలు శ్రీమతి హెచ్. గోదావరిబాయిగారి ద్వారా	రు. 25-8-0
కాకరపర్రు పంచాయతీ బోర్డు విరాళం. అధ్యక్షునిద్వారా	రు. 5-0-0
శ్రీకాకుళం వసూళ్లు శ్రీ వెంకటేశ్వరరావుగారిద్వారా	రు. 2-11-0
లోగడచేరిన మొత్తం	రు. 4820-0-9
చేరిన మొత్తం	రు. 4437-13-8

స్వాతంత్ర్యోద్యమము-విద్యార్థులు

సర్ ఎస్. వరదాచారిగారి వ్యసంగం

చెన్నపురి, ఆగస్టు 7:—

ఫెడరల్ కోర్టు న్యాయమూర్తి సర్ ఎస్. వరదాచారిగారు నిన్న సాయంత్రం పచ్చయప్పకాలేజీ విద్యార్థి సంఘ ప్రారంభోపన్యాసము గావించిరి. శ్రీ॥ తన్నీరామస్వామిగారు అధ్యక్షతవహించిరి.

సర్ వరదాచారిగారిట్లు చెప్పిరి:— విద్యార్థులు జ్ఞానసముపార్జనచే తమ బుద్ధిని వృద్ధియును వికసింపజేసికొనవలెను. స్వతంత్రముగ నిచ్చేచ [illegible] [illegible] పంచలేరు. ఇందుకు మీరు చరిత్రను తరచి చూచుట ప్రయోజనకారిగా గలదు. అమెరికా, ఫ్రాన్సు, బెల్జియం, ఫ్రాంసు, జైనా, రష్యా మున్నగు దేశముల స్వాతంత్ర్యోద్యమములు ఎలగావాన చేసుకొనెను. అప్పుడు మన దేశమునకు వాటి నెట్లు అన్వయించుకొనవలెనో పరిశీలించుడు. అప్పుడే మీరు మీ ప్రతిని సక్రమముగ నెరవేర్చజాలుదురు.

ప్రిన్సిపల్ శ్రీ బి. వి. నారాయణస్వామి నాయుడు అభివందనాలతో సభ ముగిసెను.

రాకపోకలు

సహకారసంఘాల రిజిస్ట్రారు డబ్ల్యూ. ఆర్. యస్. సత్యనారాయణగారు మధురనుండి నిన్న చెన్నపురికి తిరిగివచ్చిరి.

శ్రీ సి. ఆర్. శ్రీనివాసన్‌గారు నిన్న సాయంత్రం కలకత్తాకు రిజర్వుబ్యాంకి కేంద్రబోర్డు సమావేశమున హాజరగుటకు వెళ్లిరి.

వ్యవసాయదైరెక్టరు శ్రీ పి. హెచ్. రామరెడ్డిగారు నిన్నరాత్రి బెంగుళూరుకు, శ్రీ వి. రామకృష్ణగారు అనంతపూరుకు వెళ్లిరి.

అబ్దుల్ హమీద్ ఖాన్ గారు నిన్నరాత్రి ఢిల్లీనుండి మదరాసుకు తిరిగివచ్చిరి. పోస్టుమాస్టరు జనరలు యస్. రహమాన్ గారు నిన్నరాత్రి తిరుచినాపల్లికి వెళ్లిరి.

ఇండియన్ వైన్ ఆర్టు సంఘము

పై సంఘమువారి యాజమాన్యమున రేపు ఆదివారం (8-8-43) సాయంత్రము 5-45 గంటలకు గోఖ్లేహాలులో మేస్టర్ వి. జె. వర్మ, శ్రీయుత చిత్తూరు సుబ్రహ్మణ్యంపిళ్లై రేడియల్, మేస్టర్ వై. కృష్ణమూర్తి మృదంగము వాద్యములతో పిల్లన గ్రోవికచ్చేరి గావించెదరు.

ఆంధ్రవిజ్ఞాన సమితి

పై సమితి యాజమాన్యమున 8 వ తేది ఆదివారం సాయంకాలం 5 గంటలకు 18 కెండాల్స్ రోడ్డునందలి శకుంతలాబిలాస్ నివాసమున శ్రీ బాలాంతరపు రజనీకాంతరావుగారు వారు రచించిన గీతములను శ్రీ కేవులపల్లి కృష్ణశాస్త్రిగారి గీతములను పాడుదురు.

రావ్ బహదూరు బి. వి. నారాయణస్వామి నాయుడుగారు, అధ్యక్షత వహించెదరు.

వెయ్యిరూపాయి నోట్లు

వెయిరూపాయిల కరెన్సినోట్లు చెలామణినుండి తీసివేయబడు వని ఇటీవల ప్రకటించిన వదంతులు నిరాధారమైనవనియు అట్టి ఉద్దేశము లేదనియు రిజర్వుబ్యాంకి అధికారులు ప్రకటించుచున్నారు.



లానపరమునకును, ఆరోగ్యమునకును

ANDREWS LIVER SALT

ఆండ్రూస్ లివర్ సాల్టు

ప్రయోజనకరమైన

131

యుద్ధపరిస్థితులవలన ఆండ్రూస్ లివర్ సాల్టు ప్రస్తుతం దొరకక పోవడం శోచనీయమైన విషయం. అందరూ తమకు పరిస్థితులు అక్కరపడ్డ వెంటనే అది దొరుకుతుంది.

టి. సి. యస్. గోల్డ్ మెడల్ సినిమా లోలకులు



నెం 1|8 రు. 3/-, 12 నెలలవరకు వి. పి. ఖర్చు 10 అ.

టి. సి. నాగలింగప్ప అండ్ కంపెని,
280, జాల్‌టాక్సురోడ్డు, పార్కుటౌన్, మదరాసు.

ఏజంట్లు:— శ్రీ కె. యస్. తిమ్మప్పశెట్టిగారు, గోపురాల బిల్డింగ్సు, బెజవాడ

బహిష్టు—తీవ్రతరంబైన నా, నెలబంతరలిన నానిలబిలోయినదో "కుమారి" (రిజిస్టర్డు) గ్యారంటీగా, పనిచేయుండా, యథాప్రకారంగా ఋతుస్రావమును చేకూర్చును. నంతానవిరోధానికికూడా పనిచేస్తుంది. కూ. 3/-, పోస్టేజి 12 అ. వేరు. మొండి వ్యాధులకు ప్రత్యేకమందు రు 5/-, అ.పి.అ. 12. వేరు.

Mrs. P. DEVEE, F. D. S., (M. A.)
Tollygunge, Calcutta.

గొప్ప తరగతి గడియారాలు
తక్కువ ధరలకు

గడియారాల దినమతి పూర్తిగా నిలబిపోయినా—మేము దయతరలలో అమ్ముచున్నాము. ఖచ్చితమైన కాలం దూపును. 5 సం॥ లు గ్యారంటీ క్రోమియం కేసు రిస్టువాచి కూ. 16-8-0 గోల్డ్ కూ. 18-8-0, లేడీసైజు కూ. 20/-రోల్డు గోల్డు కూ. 25/- బ్యాటంగ్సులర్ కూ. 30/- ప్రత్యేకమైనది. 4 జాయల్సు గలది కూ. 35/- రోల్డు గోల్డు, 10 సం॥ గ్యారంటీ కూ. 38/- పోస్టేజి అ. 10/- ఏజంటికి ఆర్డరుయిచ్చినా పోస్టేజి ఉచితము.

H. DAVID & Co., (A. P.)
Post Box No. 11424, Calcutta.

నేను ఉబ్బసపు రోగిగా వున్నానా?

నమ్ముండి, నేనూ ఒకప్పుడు ఉబ్బసపు రోగినే. నమ్మండి ఉబ్బసం భేధిస్తుంటే నిస్పృహచెందకండి. మీరు సరైన మందు తీసుకొనక పోవచ్చును.

"శ్వాస-హరి" ఉబ్బసానికి డాక్టర్లు ఆమోదించిన ఔషధం—అది అసలు మూలకారణం నిర్మూలించి దాని బిహ్నాలన్నీ లేకుండా లేకుండా చేయునట్టి సరియైన చికిత్స కుట్టుమందటి మోతాదు గొంతులో నుసగు పోగొట్టును. సుఖంగా నిద్ర పట్టును. అన్నహితపుకలుగును. జీర్ణశక్తి బాగుపడును. క్రమేణ మీరు పునరారోగ్యవంతులగుదురు. మీ ఈపరితప్తులకు బలంపట్టి ఉబ్బసం శాశ్వతంగా నుయాయ మాతుంది.

3 నెలకు రు 3/-, 6 నెలకు 5-8/-, 12 నెలకు 10/-లు మందు మీద్యాంగ్రేజ్ పోస్టేజి ఉచితము.

మద్రాసు ఫ్రాంచైజీలు:— (1) అమ్మకపట్నాలకు ఫార్మసీ, సోలంకన్నమాలిక్కు, (2) శ్రీ కృష్ణప్రదర్శన, తంబుచెట్టి వీధి, మద్రాసు. (3) అప్పా అండ్ కం, ప్రకాశజారు.

మూలపదార్థములు:—

డాక్టర్ పురోహిత్ ఫార్మసీ, కాన్పూరు.



జమీందారి బంజరులలో సాగు

కృష్ణాజిల్లా ఆహారకమిటి తీర్మానం

(మా విలేఖరులవద్దనుండి)

బెజవాడ, ఆగస్టు 5:—

కృష్ణాజిల్లా ఆహారకమిటీ సమావేశం బెజవాడలో శ్రీ రామమోహన లైబ్రరీహాలులో కడచినవారం జనాబ్ మహబూబ్ అలీబేగ్ గారి అధ్యక్షతను సమావేశమై ఈ క్రింది తీర్మానములు గావించిరి.

గవర్నమెంటు బంజరు భూములు

సాగుకు లాయకైన గవర్నమెంటు బంజరుభూములను భూములు లేని వ్యవసాయ కూలీలకు లీజరైతులకు పులితంగా సాగుకు యివ్వాలనని ప్రభుత్వాన్ని కోరుచూ ఒక తీర్మానము ఆమోదింపబడెను.

జమీందారీలలో బంజరుభూములు

జమీందారీ బంజరుభూములను సాగుకు యిచ్చిన ఎస్టేటుల్యాందు అక్టుప్రకారం తమ హక్కులకు భంగం కలుగకుండనే వుద్దేశంతో జమీందార్లు బంజర్లను సాగుకు తెచ్చుటకు సంశయించుకున్నారు. కాన వాటిని సాగుకు తెచ్చి అధికాహారోత్పత్తికి బాగా జరుగుటకుగాను జమీందార్ల హక్కులకు భంగము కలుగకుండా తగుచట్టం (తాత్కాలికంగ) చేయవలసినదిగా ప్రభుత్వంవారిని కోరుచున్నయింకొక తీర్మానము చేయబడెను

పై విషయంలో జమీందార్ల వద్ద వరాయ బారంవెళ్లి సంప్రదించుటకు యీ దిగువ సబ్‌కమిటీ నియమించబడెను.

జనాబ్ మహబూబ్ అలీబేగు, సి. రాజగోపాలాచారి, రామిశెట్టి పిచ్చయ్య, వి. వెంకటరామశాస్త్రి, ఘంటసాల శీతారామశర్మ.

వినాల్టీలు, సీటిసరఫరా యిబ్బందులు

అధికాహారోత్పత్తికిగాను సాగుకు జేసిన గ్రామాల విషయంలో అధికారులు రైతుల వృత్తాహాన్ని ఆటంకపరుస్తున్నారు. కాన కలెక్టరుగారిని యీ విషయంలో యింకి వరకు జేసిన పెనాల్టీలను రద్దుచేయాలని, ముకముందు వేయరాదని కోరుచు తీర్మానింపబడెను.

నీటిసరఫరా విషయములో ప్రభుత్వవారు ప్రకటనలద్వారా కలగజేసిన సౌకర్యాలు క్రింది వుద్యోగస్థులు శ్రద్ధతో అమలు జరుపకపోవటమే గాక మామూలు పరిస్థితి [illegible] పెట్టుచున్నారు. [illegible] మంచు అవసరమైన అదనపు నీటిసరఫరాలను (ముఖ్యంగా కనీసం కాలువ చివరిభాగాల్లో) ఏర్పరచి మైన అభ్యంతరము పెట్టకుండా కలుగజేయాలని కోరుచు మరొక తీర్మానం గావింపబడెను.

పత్తికొండలో వ్యజలఘోష

పత్తికొండ, ఆగస్టు 4:—

పత్తికొండలో పుడ్‌కమిటీ ప్రారంభించి గ్రామములో రేషనింగుకార్డు లిచ్చి ఒకనెల కావచ్చినది. రేషనింగుకార్డులు ఇంటిలోగల జనసంఖ్య వాటికి తగినబియ్యము, జొన్నలు, గోధుమలు, కిరసనాయిలు క్రమప్రకారము కమిటీవా రేర్పరచిరి. కమిటీ యేర్పాటులతో తాలూకా తహశీలుదార్లవారు నోడ్పడిరి కాని కమిటీవా రేర్పరచిన ప్రకారం ఏవస్తువు నీరజనులకు దొరకుటలేదు. ఈగ్రామంలో నాన్యులు తెప్పించు కోటాదార్లు తక్కువ కతకు కలో ధాన్యము ఒక వేళ వచ్చినను సప్లయి సరిగా అగుటకు వీలులేదు. కో ఆపరేటివ్ స్టోర్సులోగూడ కొంతసరుకుండునుగాని అదికూడా చాలుట లేదు. ఏదో వున్న ధాన్యమునే పంచిపెడదుని ప్రయత్నించిన ప్రతిమనిషికి అందుటలేదు. అక్కడికి 2-3 చోట్లకూడా బియ్యము ప్రతిమనిషికి 1/4 శేరు కంటున వేయుచున్నారు. చాలుటలేదు. ఇతర ధాన్యము లేక ప్రతిమనిషికి బియ్యమునే వేయుచున్నందున కుటుంబములకు తగినట్లు దొరకుటలేదు. ప్రజలు ఘోషపెడుచున్నారు.

ప్రతిదినం 12 గంటలు మొదలు సాయంత్రం 7 గంటల వరకు గలభా యేకుపగమన్నది. 2 వ తేదీన శ్రీ కర్నూలు జిల్లా కలెక్టరు పత్తికొండకు వచ్చి ప్రజలను విచారించిరి. తిండిలేదనీ ధాన్యము దొరకదనీ ప్రజలు మొరపెట్ట సాధ్యమైనంత త్వరగా ధాన్యమునుంచుకుపగా సరిఫరా చేయుచు అందరికి దొరకునట్లు జేయబడునని చెప్పిరి. స్థానికోద్యోగులు పరిపాలనమునగల పల్లెలలో పెద్ద రైతులవద్ద గల ధాన్యమును తెచ్చి స్టోర్సుకు సప్లయి చేయుచున్నారు. కాని, ఆ గ్రామాల ప్రజలుకూడను, ఈ గ్రామానికే ధాన్యమునకు వచ్చుటకల్ల యెవరికి దొరకుటలేదు. 2 తేదీన పత్తికొండకు సుమారు పల్లెలజనులు 8, 4 వేల జనము వచ్చినది. మనిషి 1-కి 0-4-0 బియ్యం చేసి పంపిరి.

ఖద్దరుధర పెరుగుదలకు కారణము

అ. భా. చరఖాసంఘం అధ్యక్షుని ప్రకటన

బొంబాయి, ఆగస్టు 5:—

అఖిలభారతచరఖాసంఘపు అధ్యక్షులు ప్రెసిడెంటుగారిట్లు వ్రాయుచున్నారు:—

గతసంవత్సరము మిల్లువస్త్రముల ధరలు పెరుగ నారంభించినపుడు ఖద్దరుధరలలో నూర్పేమియు లేకుండెను. తరువాత మార్కెటులో నెల్ల చవుకవస్త్రము ఖద్దరు అనే స్థితికి వచ్చెను. గవర్నమెంటు కంట్రోలు ఆర్డరువలన మిల్లువస్త్రముల ధరల పెరుగుదల అరికట్టబడుటచే ధరలు తగ్గుచున్న యీ సమయమున ఖద్దరుధరలు పెరుగుచున్నట్లు గనపడుచున్నది. ఈ హెచ్చుతగ్గులకు కారణమేమిటా యని కొందరు మన భాంధవులలో మొదటినుండియు విచారించుచున్నారు.

జీవనభృతి ప్రణాళిక అమలులోనికి వచ్చినప్పటినుండియు ఖద్దరుద్యమ చరిత్రను జాగ్రత్తగా గమనించుచున్నవారికి వ్యత్యాసమార్పుర్యము గలిగింపజాలదు. మా ప్రయత్నమునకు ఖాదీ అర్థశాస్త్రము ప్రత్యేక సిద్ధాంతములపై నాధారపడియున్నది. లాభములు సంపాదించుట సంఘ యుద్దేశ్యము గాదు. కావున ఖదరు అమ్మకం ధరలు పెరిగినవన్న ఉత్పత్తి ఖర్చులు పెరిగినవని అర్థము చేసుకొనవలెను.

మిల్లువస్త్రముల ధరలు పెరుగ నారంభించినపుడు దూదిధరలో చెప్పదగినంత నూర్పేమీ లేదు; పనివారల మజూరీలుకూడ ప్రస్తుత మజూరీల పరిమితికి పెరిగియుండలేదు. కావున అప్పుడు ఖద్దరు ధరలు పెంచవలసరము లేకుండెను. దరిమిలాను దూదిధరలు నూటికి నూరుకంటె నధికముగా పెరిగినందునను ఆహారపదార్థముల ధరలు పెరిగినందునను, జీతవారికిని, కేవలమ జీవనోపాధికి కాలలసిన మజూరీ ముట్టగలవారలకు గాను, మేము వారి మజూరీలను నూటికి నూరు పెంచవలసివచ్చెను. ఇందువలన ప్రస్తుతపు ఖదరమ్మకపు ధరలు గుడి ధరలకంటె రమారమి చెట్టింపవలెను. పదార్థములధర లెప్పటికప్పుడు పెరుగుచున్నందున ప్రస్తుతపు మజూరీలు కేవలమ కనీసపు మజూరీలను విషయమును దృష్టియుం దుంచుకొని ప్రజోపయోగ కరమగు నీ ఖదరుద్యమమును పెంపొందించుటకు ఖదరభిమానులు సర్వవిధముల తోడ్పడుదురని యాశించుచున్నాను.

వడ్లపూడివద్ద కాలువలో ప్రమాదం

తెనాలి, ఆగస్టు 5:—

(వడ్లపూడివద్ద కాలువలో రెండెడ్లుబండి పడి కొట్టుకొని పోవుటకు సంబంధించిన వివరాలు నిన్నటి పత్రికలో ప్రకటించబడినవి) ఈ బండిలో నుండినవారు మహమ్మదీయులు నియు తెనాలితాలూకా కొండూరు గ్రామస్తవ్యులనియు మంగళగిరి సమీపము కాలూరులో వివాహంచేసికొని తిరిగి వచ్చుచుండగ ఈ ప్రమాదమునకు గురియైరనియు తెలియుచున్నది. పెండ్లికొడుకు పెండ్లికూతురు మరి ఇద్దరు పిల్లలు మాత్రం బ్రతికికనియు మిగతవారిజాడ తెలియలేదనియు వార్త వచ్చినది.

ఆంధ్రరాష్ట్ర ఆయుర్వేద ప్రచార మహాజనసభ

తెనాలి, ఆగస్టు 5:—

పై సభ తెనాలిలో 15 వ తేదీన జరుపుటకు యీ క్రిందివారు ఆహ్వాన సంఘముగా నెన్నుకొనబడిరి. అధ్యక్షులు:— శ్రీ కొమ్మూరి కాశీ విశ్వనాథశాస్త్రిగారు. కార్యదర్శి:— డాక్టరు పసుపులేటి కృష్ణమూర్తిగారు. (స్వ. వి.)

వెద్దాపురంలో ధాన్యపుకంట్రోలు

వెద్దాపురం, ఆగస్టు 5:—

నిన్నను స్థానిక డిప్యూటి కలక్టరు శ్రీ కృష్ణస్వామిపిళ్లెగారు స్థానిక బియ్యపు మిలు నుజమానులను పిఠాపురం తుని వర్తకులను సమావేశపర్చి ధాన్యము బియ్యము ఏఏరప్రకారం అమ్మవలెనో తెలియపర్చిరి. యీ సందర్భములో రమారమీ 8000 బస్తాల ధాన్యము కమాండెరు చేసినట్లు తెలిపిరి. బియ్యము పువాసలు, [illegible] వగైరాలు బస్తా 1 కి రు 21-4-0 న్న కిబిలీ వగైరా సన్నబియ్యము బస్తా 1 కి రు 23-4-0 దాకా అమ్మవలసినదనిన్ను పువాస వగైరా ధాన్యము బస్తా 1 కి రు 9-14-0 కన్న ఎక్కువ అమ్మినవారు శిక్షార్హులు అగుదురనియు తెలిపిరి. వర్తకులు సంఘముగా ఏర్పడి అందుల కంగీకరించిరి. రెండురెండలలోపల బియ్యము అతిదారుణముగా ధరలుపెంచి అమ్ముచుండుటచే యీ ప్రస్తుతధరలు పేదజనులకు బహు హానికరముగా వున్నవి.

స్టాండర్డుకాను అమ్మకమును గురించి ఇదివరలో జమ్ముతా రసుకొన్నవారు కొన్ని మరణులు కోరుటల్ల యింకా ఇచ్చుట అమ్మకం ప్రారంభము కాలేదు.

సత్తెనపల్లి తాలూకాలో వరదలవల్ల నష్టం

వివరాలు తహసీలుదారుకు యివ్వబడెను

సత్తెనపల్లి, జూలై 31:—

శ్రీ పావిలాలపోపాలకృష్ణయ్యగారిట్లు వ్రాయుచున్నారు:—

ఈ నెల వచ్చిన కృష్ణావరదలు సత్తెనపల్లి తాలూకాలో ఉత్తర సరిహద్దున తాకినవి పరిచింది.

ఈ ప్రాంతాలలో నష్టాలవివరాలు తీసికొనుటకు రైతుసంఘంనాయకులు మూడుదళాలుగా 23 వ తేదీ బయలుదేరి నాలుగురోజులు గ్రామాలన్నీ కయ్యలతో తిరిగి 26 వ తేదీ రాత్రికి నష్టాలు వివరాలు తీసికొనివచ్చారు. ఈ వరదలవల్ల 1069 ఎకరాలు ముంపులో పడిపోయినవి. ఈ భూములలో రు 6540 ల విలువగల విత్తనాలు నేశారు, రు 7410 ల వ్యవసాయఖర్చులకు వ్యయించారు. గ్రామస్థుల అంచనాప్రకారం ఈ వరద ముంపులో నష్టపడిపోయిన పొలాలలో 40226 బస్తాలు ధాన్యం పండేఅవకాశం వుండేదని తేలింది. అది అంతా నష్టమే!

ఈ నష్టాలవివరం 18 వ తేదీ 21 వ తేదీ తాలూకా రైతుసంఘం తహసీలుదారుగారికి తెలియజేశారు. ఈ వరదలవల్ల కలిగినష్టం వివరాలు గ్రామవారీగా, రైతువారీగా తయారుచేసి ఒక మెమోరాండంను ఈరోజు తాలూకా రైతుసంఘంతరఫున సత్తెనపల్లి తహసీలుదారుగారికి యిచ్చారు. నష్టపడిన వత్తినాలు యిప్పించవలెనని, వ్యవసాయాభివృద్ధికి టక్కావీ అప్పులు యిప్పించవలెనని అధికాహారోత్పత్తికి, జేశరక్షణకు సహాయపడవలెనని కోరారు. అందుపై తహసీలుదారు శక్తివేత సైనంతవరకు సహాయంచేయడానికి ప్రయత్నిస్తానని చెప్పారు.

ఆంధ్రదేశ వార్తలు

(మా విలేఖరులవద్దనుండి)

నరసారావుపేటమునిసిపాలిటీ

నరసారావుపేట, ఆగస్టు 3:—

స్థానిక మునిసిపల్ కమిషనరుగారైన శ్రీ చల్లా కాశీ విశ్వేశ్వరరావుగారికి నేబడిన అవిశ్వాసతీర్మానము నిన్నటిదినం పురపాలకసంఘ ప్రత్యేక సమావేశమునందు చర్చకు జేబడెను. ప్రస్తుతమున కమిషనరుగారు యీ పట్టణమునుండి నెల్లూరుజిల్లాకు నేషనరీ పబ్లిక్ ప్రాసిక్యూటరుగా బదిలీ కాబడినట్లు వుత్తర్వులు [illegible] యుండుటచే పదవి తీర్మానము వుపసంహరించుకోబడెను.

శ్రీ తత్వానంద స్వాములవారు

వినయాశ్రమం, ఆగస్టు 5:—

శ్రీ తత్వానందస్వాములవారు ఆలీపూరు జైలులో రక్తపు పోటుతో బాధపడి అనారోగ్యకారణముల ననుసరించి ఎట్టిమరణులు లేకుండ 19-7-43 నాడు గవర్నమెంటువారిచే విడుదల చేయబడిరి. ప్రస్తుతము వారు శ్రీ వినయాశ్రమములో వైద్య చికిత్స పొందుచున్నారు.

తెనాలి

ఆగస్టు 5:— శ్రీ జాగర్లమూడి కుప్పస్వామి చౌదరిగారికి రావుబహదూరు బిరుదము శ్రీ చింతమనేని శివరామయ్యచౌదరిగారికి రావుసాహెబు బిరుదు లభించినందుకు శ్రీ గుంటుపల్లి రామయ్యగారికి శిష్టిగ్రిష్టు మున్సబుపదవి లభించినందుకు పై మూర్గురి గౌరవార్థమై తెనాలిలో శ్రీగోగినేని రంగనాయకులు చౌదరిగారు భోజనపువిందు గావించిరి.

గుడివాడ

ఆగస్టు 4:— శ్రీ ఆడుసుమిల్లి వెంకటసుబ్రహ్మణ్యం చౌదరిగారు గుడివాడ మ్యూనిసిపల్ కౌన్సిలు ఛైర్మనుగా ఎన్నుకొనబడిన సందర్భమున వారిగౌరవార్థము ప్రెసిడెంసు మెచిజిస్ట్రేటు శ్రీ వి. వెంకటేశ్వరరావుగారు గౌరీశంకర సినిమాహాలందును, మ్యూనిసిపల్ కౌన్సిలరు శ్రీమతి పి. సరస్వతమ్మగారు మ్యూనిసిపల్ ఆఫీసందును తేనీటివిందుల నొసంగిరి.

గుంటూరు

ఆగస్టు 5:— నిన్న సాయంకాలము శ్రీ కృష్ణదేవరాయ మందిరములో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కోరుమేరకు చేరుచున్న డా॥ అనంతరామశాస్త్రిగారికి గుంటూరు టవున్ మెడికలు సంఘపువారు గొప్ప విందొసగిరి. ఈ విందుకు చాలా మంది లేడీ డాక్టరులు కూడా హాజరైరి.

తాడికొండ

ఆగస్టు 3:—గుంటూరుజిల్లా తాడికొండ గ్రామ, ముస్లింలీగు వార్షికసమావేశం తాడికొండ ముస్లించౌకవద్ద గుంటూరునందలి అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటరుగారైన ఖాన్ ఎ. రహమాన్‌గారి అధ్యక్షతన ఆగస్టు 1; 2 తారీఖులలో జయప్రదముగా జరుపబడెను. పరిధికు మహమ్మదీయులు, హిందువులు పాల్గొంటున్నారు అనేకులు విచ్చేసిరి.

మడకశిరా తాలూకా గ్రామోద్యోగుల సభ

పెనుకొండ, ఆగస్టు 4:—

నిన్నటిదినం మడకశిరా తాలూకా గ్రామోద్యోగియుల మహాజనసభ డివిజన్ సబ్‌కలెక్టర్ శ్రీ ఎ. ఎస్. నాయుడు, ఐ. సి. ఎస్. గారి అధ్యక్షతను జరిగెను. శ్రీ ఎం. సుబ్బరావుగారు, సంఘపు నిఘంటను చదివిరి.

ఈ సంవత్సరమునకు శ్రీ పి. వృషేంద్రగౌడుగారు, అధ్యక్షులుగను, శ్రీ నాగిరెడ్డిగారు ఉపాధ్యక్షులుగను, శ్రీ ఎం సుబ్బరావు, (మడకశిరా) గారు కార్యదర్శిగను, శ్రీ హెచ్. డి. హనుమంతగౌడు, కోశాధికారిగను, ఏకగ్రీవముగా ఎన్నుకొనబడిరి.

జంపని కోవాపరేటివు బ్యాంకుకేసులో శిక్షలు

తెనాలి, ఆగస్టు 5:—

తెనాలితాలూకా జంపని గ్రామంలోని కోవాపరేటివుబ్యాంకు తాలూకు సొమ్మును దుర్వినియోగపరచినారని స్పెషల్ మీడ స్ట్రేటుగారిపద్ద గుంటూరుజిల్లా కోవాపరేటివు రిజిస్ట్రారుగారు పెట్టినకేసులో ఈ క్రిందివిధమున ముద్దాయిలకు కఠినశిక్షలు జరిమానాలు విధింపబడెను.

బ్యాంకుఅధ్యక్షులు గొంటి వెంకటరామయ్యగారికి ఒకసంవత్సరము కఠినశిక్ష 500 ల జరిమానా, నందిరాజు సత్యనారాయణ సూపర్వైజరుగారికి 2 సంవత్సరముల కఠినశిక్ష 300 ల రూపాయిల జరిమానా, నందిరాజు వెంకటప్పగారికి 6 మాసముల కఠినశిక్ష 50 రూపాయిల జరిమానా, కఠినరపు పరబ్రహ్మంగారికి 6 మాసముల కఠినశిక్ష 50 రూపాయిల జరిమానా.

కాకినాడ

ఆగస్టు 5:—నిన్న సాయంకాలం గోదావరి ఛాంబర్ ఆఫ్ కామర్సువారు యిక్కడి ఆంధ్రబ్యాంకు ఏజంటుగా 5 యేండ్లు పని చేసి బెజవాడ ట్రాన్సుఫర్ అయిన శ్రీ వంగవీటి వెంకటరమణయ్యగారి గౌరవార్థము విందు గావించిరి. జిల్లాకలెక్టరు, జిల్లాపోలీసు సూపరింటెండెంటు, రాయల్ ఎయిర్ ఫోర్సు అధికారులు, దివాన్ బహద్దర్ కొమ్మిరెడ్డి సూర్యనారాయణమూర్తిగారు, రావు సాహెబు కాపలి సీతారామయ్య, రావు సాహెబు కృష్ణమూర్తి వెంటి పేర్రాజు, శ్రీ లక్కరాజు సుబ్బారావు, పారుపూడి బాపూరావు, చిట్టూరి రంగయ్య, చోడే అప్పారావుగార్లు, ఉద్యోగులు, ఉద్యోగార్థులు, వర్తకులు విందుకు వచ్చియుండిరి.

గుంటూరు

ఆగస్టు 3:—ఈ నెల 1 వ తేదీ హిందూపురము వుపపాలక సంఘాధ్యక్షులగు శ్రీ గట్టా వెంకటశేషయ్యగారు సుమారు 2 వేల మంది బీదలకు అన్నదానము సల్పిరి.

7వ జాతీయ పారిశ్రామిక ప్రదర్శనం, గుంటూరు

(హిందూకాలేజికి ఎదురుగా)

మీ పరిశ్రమలను, ప్రదర్శించుడు, ప్రకటించుడు, పేదరికమున బాధపడుచున్న ప్రజలకు నేర్పుడు.

స్టాల్సు కొద్దిగా మాత్రమే యున్నవి. వెంటనే బుక్ చేసికొనుడు.

ఎస్. నూరుద్దీన్,
మానేజింగ్ ప్రొపయిటర్.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్.

"ఇండియాలో గొప్ప భారతీయ జాయింటు స్టాక్ బ్యాంకు" (స్థాపితము:—1911 డిశెంబరు)

అనుమతింపబడిన మూలధనం	రు 3,50,00,000	చెల్లించిన మూలధనం	రు 1,68,13,200
వసూలైన మూలధనం	రు 3,36,26,400	రిజర్వు నిధులు	రు 1,48,32,000

ది 30-6-43 వరకు డిపాజిట్లు మొత్తం రూ. 72,27,68,300

హెడ్ఆఫీసు: మహాత్మగాంధీరోడ్డు, ఫోర్టు, బొంబాయి.

ఇండియాలో అంతటా 180 బ్రాంచీలు, సబ్‌ఆఫీసులు గలవు. మానేజింగు డైరెక్టరు: హెచ్.పి. కాప్టన్, జి. పి. డైరెక్టర్లు:—యస్ హెచ్. పి. మోడి, ఇ.పి.యి. (వైస్ఛైర్మన్), హరిదాస్ మధుసూదనదాస్‌గారు, అర్.దేశిక్ పి. దురాస్వామిగారు, దివాన్ బహదూర్ డి. రామన్‌గారు, బిజల్ దాస్ కంజిగారు, నూర్ మొహమ్మద్ ఎం. చినోయ్‌గారు, బాబూ జగజీవన్‌దాస్ లాంగారు. ధరంసీ ముల్‌రాజ్ భాటియాగారు, యస్ అర్.దేశిక్‌దలాల్, ఇ.టి., బార్టన్‌జి (ఫ్రాముజీ కామన్సులైట్‌గారు.

లండన్ ఏజెంట్లు:—మెసర్సు. బార్క్లేస్ బ్యాంకు లిమిటెడ్, మెసర్సు. మిడ్‌లాండ్ బ్యాంకు లిమిటెడ్.

న్యూయార్కు ఏజెంట్లు:—ది గ్యారంటీ ట్రస్టు కంపెనీ ఆఫ్ న్యూయార్కు.

అన్నివిధములగు బ్యాంకు వ్యాపారములు చేయబడును. వివరములకు వ్రాసి తెలిసికొనుడు.

దక్షిణ ఇండియాలోని బ్రాంచీలు:—ఆదోని, అల్లెప్పి, బెంగుళూరు, బెజవాడ, కాలిక్కట్, కోయంబత్తూరు, కోకనాడ (డ్రోణాచలం), ఎర్నాకులం, గుంతకల్, కోయిల్‌పట్టి, కర్నూలు, మంగళూరు, మధుర, నంద్యాల, నెల్లికల్, పాల్లక్కాడు, సేలం, తిరుచ్చూరు, ట్రిచినాపల్లి, తూత్తుకూడి, ఉడుమలపేట, విరుదునగర్, తిరువన్నామలై, కడప.

వేంకటేశ్వర ఆయుర్వేద నిలయం, చింతలూరు

ఆలమూరుపోస్టు, తూర్పుగోదావరిజిల్లా.

శాస్త్రీయమైన ఆయుర్వేద ఔషధములు లభించును.

—: బ్రాంచీలు :—

1 కాకినాడ, 2 రాజమండ్రి, 3 పెద్దాపురము, 4 అనకాపల్లి, 5 ఏలూరు, 6 అమలాపురము, 7 తుని, 8 రామచంద్రపురము, 9 గుంటూరు, 10 బెజవాడ, 11 పాలకొల్లు, 12 బందరు, 13 విజయనగరము, 14 తెనాలి, 15 నెల్లూరు 16 భీమవరము 17 కడప, 18 తణుకు, 19 రాజోలు, 20 తాడేపల్లిగూడెం, 21 పొన్నూరు, 22 వరంగల్, 23 చీరాల, 24 కర్నూలు, 25 పిఠాపురము, 26 ఒంగోలు, 27 సికింద్రాబాద్, 28 బిక్కవోలు, 29 రేపల్లె, 30 అరవల్లి.

గుళ్లుం మార్కు అహ్మదాంజనము

బాధపడుచున్న మానవకోటికి అమూల్యదాయిన మైనది.

అహ్మదాంజన్ డిపో, బెంగళూరు సిటి.

ఘనతరమగు దేశీయ సౌభాగ్యము.

అసలు పరిశోధనకు మించిన కృషి మరియొకటి లేదు. క్రొత్తవస్తువులను కనిపెట్టి వాటి యుత్పత్తిని అభివృద్ధిపరచుట మూలముగా దిగుమతులలో కేలకొలది రూపాయలు నిలువచేయుగలిగినచో, గొప్ప ఆర్థికాభివృద్ధి చేకూరిన దనవచ్చును.

దేశీయపరిశ్రమల అభివృద్ధికి నిర్దుష్టమగు శాస్త్రీయ పద్ధతులపైన బేసిక్ కెమికల్సు తయారుచేయుటకు యంత్ర సామగ్రిని నెలకొల్పినందువల్ల మెట్టూరు కెమికల్ అండ్ యిండస్ట్రియల్ కార్పొరేషన్ వారు పారిశ్రామిక రసాయనముల స్వాతంత్ర్యసిద్ధిని బడయుటలో చాల ముందుకు వచ్చుటయే కాక విదేశములనుండి ఈ రసాయనముల దిగుమతులను చాలభాగము తగ్గించినవారైరి.

ఉత్పత్తిచేయుట కవసరమైన వసతులన్నియు పరిపూర్ణముగా అలవరచుకొని దేశమును బ్రహ్మాండమగు యింజనీరింగ్ సంస్థలలో నొకటిగా పరిగణింపదగిన మెట్టూరు కెమికల్ అండ్ యిండస్ట్రియల్ కార్పొరేషన్ వారు, పరిశ్రమలకు ఆధారభూతమైన అవసరములను తయారుచేయుము, భారతపరిశ్రమలకు విస్తారముగ సహాయ మొనగూర్చుచున్నారు.

ఆధారభూతమగు రసాయనములు.

బ్లీచింగు పౌడరు • పొటాసియమ్ క్లోరేట్ కాస్టిక్ సోడా • లిక్విడ్ క్లోరిన్ • బేరియమ్ క్లోరైడ్ • కాల్షియమ్ క్లోరైడ్ • సోడియమ్ సల్ఫైడ్

ది. మెట్టూర్ కెమికల్ అండ్ యిండస్ట్రియల్ కార్పొరేషన్ లిమిటెడ్.

మేనేజింగు ఏజంట్లు:—

మెట్టూరు డామ్ (శేషసాయి ప్రదర్శ్ లిమిటెడ్, త్రిచినాపల్లి) సౌత్ ఇండియా

FAS ST-1-5.

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, ఆగస్టు 7:—

(581 పౌ॥ బా॥ 1-కి ఎక్సు లోస్తాగిడ్డంగులు)

శ్రేష్ఠరకం మెషిన్‌పప్పు	ఆఫీసురకం	
,, ,, ,,	88-0-0	86-0-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి	చెక్కురకం	స్టాకులేదు
ఎక్స్‌పెల్లర్	162-0-0	164-0-0
టెంకాయనూనె 88 పౌనులు గల డబ్బా 1-కి		15-10-0
ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు		
పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వ రకం		195-0-0

పక్కెర

కాన్పూరు	43-15-3	46-5-0

బంగారు వెండి ధరలు

చెన్నపురి, ఆగస్టు 7:— 1-వ గం

పవరను 1-కి	(టోకు ధర)	58-0-0
పవరను 1-కి	(చిల్లర ధర)	58-4-0
పెట్లా బంగారు	(తులం)	73-8-0
గోల్డు మూసా తులము 1-కి		78-0-0
శీమవెండి తులము 100-కి	(రెడి)	107-0-0
వెండి తులం 1-కి		1-1 0

పన్నువాతమునకు అమోఘమయిన
క్షీరబల 101 సార్లు ఆవర్తితము
2. ఆయువేరము
వాడిచూడుడు. తృప్తి చెందుడు.
ఆయుర్వేదాచార్య ఎం. మూరవమీనన్,
ఎ. ఎం. ఎ. సి. కళాసర్వింగు ఫిజిషియన్.
మలబార్ ఆయుర్వేదిక్ స్టోర్సు
107 బ్రాడ్‌వే, మదరాసు

QUININE SULPHATE
TABLETS—5 grs.
100 ... ... Rs. 7
500 ... ... ,, 30
AMERICAN DRUG CO.,
Post Box No. 2157, Calcutta.

CATARACT
కాటరాక్టు
Degon's EYE-CURE (Regd.) యింతకాలము నుండి యున్న కంటి పొరకును యితర కంటిజబ్బులకు గ్యారంటీ అయిన ఔషధం. నేత్రకళలు తిరిగి నుగ్గాని పొందాడు. అపాయరహితమైన అపరేషను అక్కరలేదు.
బుడ్డి 1-కి రు. 2/- పోస్టేజి అణాలు 10/-
KAMALA WORKS,
Panchpota, Bengal.

నెరసిన వెంట్రుకలు
పోగొట్టుకొనుడు
"ఆదివరైక్ హైరాయిలు" (రిజిష్టర్డు)
వెంట్రుకలు యింతకెరసినా సరే, అమూలాగ్రంగా నల్లగా నిగనిగలాడునట్లు చేయును. ఇది 10 సంవత్సరములకు పైగా దాన్ని వాడబడి సిఫారుచేయబడినది. రంగుపోయేటం మానెయ్యండి. నేటినుండే ఆదివరైక్ వాడడం ప్రారంభించండి. పెద్ద సీసా రు 3-4/-లు, చిన్నసీసా రు 2/- మూడుసీసాలు గంటి పోస్టేజి ఉచితం.
ఏజంట్లు:—అప్పా అండ్ కో,
286, చైనాబజారురోడ్డు, మద్రాసు
స్టాకిస్టులు:—సి. జే. సేత్, 2, బందర్ వీధి, మద్రాసు, న్యూ స్ట్రీట్, తిరుపతి

స్టెడ్
గ్రామోఫోన్ సూదులు
STEAD NEEDLES
మార్కెటులో కెల్లా శ్రేష్ఠమయిన సూదులు.

కాశ్మీర్
దద్దులఅమోఘనివారిణి

సౌగంధిక కురులకు అరవిందముల వాసనగల
కాబ్రి సూనె
వాడినట్లయి వాటి లావణ్యము తెలియును
ఈ సూనె మాత్రమే వాడినట్లయిన సమయములలో తెలియగు చేయబడినది. కురుగ్లకు వాడినట్లయి, కురులు నిగనిగలాడునట్లు చేయును.
BENGAL CHEMICAL, CALCUTTA - BOMBAY.
ఏజంటులు: ఎస్. [illegible] కో, 41, బందరువీధి, మద్రాసు.

రాయలసీమ క్షామనిధి

రాయలసీమ దినోత్సవములు

పిఠాపురము, ఆగస్టు 4:—

శ్రీమత ఆదివారము శ్రీ పెండ్యాల రావు బ్రహ్మంగారి అధ్యక్షతలను జాతీయ యువజన సంఘ సభ్యులు రాయలసీమ దినోత్సవమును జరిపిరి.

ఆగస్టు 4:—ఇన్పట ఆగస్టు 1 వ తేదీ రాయలసీమ క్షామనివారణ దినముగ జరుపబడెను.

ఆ సందర్భమున బాపట్లలో 112 రూపాయలు రొక్కముగాను, 12 బస్తాల ధాన్యము బాపట్లలోను 43 బస్తాల ధాన్యము బాపట్ల సమీప గ్రామములు బుద్దాము, చింతాయిపాలెం, గణపవరములలోను వసూలు చేయబడినది.

బాపట్లపంచాయతీబోర్డువారు రాయలసీమ క్షామనివారణనిధికి యిచ్చుటకు 116 రూపాయలు తీర్మానం గావించిరి. మొత్తముపై నిధి వసూలు సందర్భమున 56½ బస్తాలబద్దలు, 1108 రూపాయలు రొక్కము యిచ్చుటకు వసూలు గావింపబడినది.

నరసారావుపేట, ఆగస్టు 3:—

నరసారావుపేటలో ఆదివారము జరిగిన రాయలసీమ క్షామ దిన సభకు శ్రీ చావలి అవధానిగారు అధ్యక్షత వహించిరి. రూ 30/- సభలో వసూలు చేయబడెను.

సాయిబుపేట పంచాయితీబోర్డువారి రాయలసీమ క్షామనిధికి రూ 116/- విరాళము సక్రమ తీర్మానించిరి.

నూజివీడుపేటలో ఆగస్టు 1 వ తేదినసభ జరిగెను. కొంతధాన్యం రొక్కము వసూలు చేయబడెను.

గుంటూరు వసూళ్లు

గుంటూరు, ఆగస్టు 6:—

శ్రీ దేశభక్త కొండ వెంకటప్పయ్యగారు గారిట్లు వ్రాయుచున్నారు:—

శ్రీ సర్ విజయ గారు ఈ పట్టణమునకు విచ్చేసినప్పుడు వారికి సమర్పింపబడిన 2500 లు గాక శ్రీ రాయబహదూర్ కొలయ్యగారు వసూలుపరచినదియు విద్యార్థులను, లేడిరులను వసూలుపరచినదియు, కాఫిక్లాం లేమను ఓరియంటల్ ఫీమాకంపెనీ ఉద్యోగస్థులు మ్యునిసిపల్ కౌన్సిలు వారు తీర్మానించినది మొత్తము రు 4068-4-తేలినది. ఈ వసూళ్ల విషయములో విద్యార్థులను శ్రీ జాలయ్యగారును సలిపిన కృషి చిక్కిలి శ్లాఘనీయము. శ్రీ అరవపల్లి వెంకటరావుగారు ఒక్కరే రు 500/- విరాళముగా మార్గదర్శకులైరి. ఇతర విషయములో లక్షలాదుల విరాళమునిచ్చిన ఈ గుంటూరు పౌరులు రాయలసీమ క్షామనివారణ నిధికి వాలుగుళ్ల రూపాయల కొరుగుట అతిశయోక్తి కాదు యని చెప్పజాలము. ఇంకా తేరకైన ఇతర పట్టణములవారితో ఇంచుమించు పరితూగినందుకు కొంత సంతసించగినదే.

రాష్ట్ర రైతుసంఘం కరువునిధి వసూళ్లు

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘంవారు స్థాపించిన కరువునిధికి ఇంతవరకు రు 5596-12-0 వసూలైనదనియు క్షామ ప్రాంతములకు పంపవలసిన్నట్లు తేదితర విధముల వ్యయమైనసొమ్ము పోను ప్రస్తుతం రూ 1415-11-2 తనువద్ద నిలవయున్నదని రాష్ట్రరైతుసంఘం కార్యదర్శి వ్రాయుచున్నారు.

వెనుకొండ తాలూకాలో క్షామ కేంద్రాలు

వెనుకొండ, ఆగస్టు 5:—

ఈ తాలూకా కొత్తచెఱువు గ్రామమున సుమారు నెలదినములకుండి క్షామపనులు జరుగుచున్నవి. ఇచట సుమారు ప్రతిదినము 3, 4, వేలు కూలీలు పనిచేయుచున్నారు. కొత్త చెఱువుకుండి ధర్మవరమునకు రోడ్డు వేయుచున్నారు. ఈ పనులేక్ వర్కుగా మార్చబడినది. బుక్కపట్నం యొద్దనున్న సిద్దరాంపురం క్షామపనులకు కూడా ప్రతిదినము 8, 4, వేల కూలీలు వచ్చుచున్నారు.

ధాన్యం నిలవ స్వాధీనం

వెనుకొండ, ఆగస్టు 5:—కనుచినవారపు సహకారులు వారు పోలీసు సిబ్బందితో యిచ్చుకి 2 మైళ్లదూరమునన్న ఇసలాపురం గ్రామమునకు వెళ్లి రైతులు నిలువయుంచికొండిన ధాన్యములను (రాగులు, జొన్నలు, వరి) సుమారు 100 బస్తాలను తీసుకొనిరి. తాలూకా ఆఫీసుయం దుంచబడినది. అది ఇంకను అమ్మబడలేదు.

స్టేట్ కౌన్సిల్ సభలో చర్చలు

(2-వ పేజి తరువాయి)

రాష్ట్రీయ ప్రభుత్వము లిట్టి నిబంధనలు చేసెనో లేదో చెప్పజాలను. ఐనను, 1942 సం॥ జనవరిలో కేంద్రప్రభుత్వమువా రొకసిద్ధాంతమును నిర్వచించి అప్పటినుండియు దానిని కేంద్రప్రభుత్వ సెక్యూరిటీఖైదీలకు వర్తింపజేయుచున్నారు. ఈ సిద్ధాంతము నంగీకరింపవలెనని రాష్ట్రీయ ప్రభుత్వములవారు కోరబడిరి. ఈ సిద్ధాంతి మేమనగా, ఒక సెక్యూరిటీఖైదీ కుటుంబస్థితినిబట్టి అలవెన్సు యిచ్చుట అవసరమైనప్పుడును, సదరు వ్యక్తిని డిటెయినుచేయుటవల్ల కుటుంబమునకు వచ్చుచుండిన రాబడి ఆగిపోయెనని యెఱుజాలైనప్పుడును కుటుంబమునకు అలవెన్సు యివ్వవలెను. కాంగ్రెస్ సెక్యూరిటీ ఖైదీల విషయమున ఈ సిద్ధాంతి మమ్మర్హగా అమలుచేయబడుచున్నది.

ఫీఫ్‌కమిషనరు రాష్ట్రములలో డిటెయిన్ చేయబడిన ఆర్థికి కుటుంబములకు అలవెన్సు లిచ్చిరి. ఇతరరాష్ట్రముల విషయమై సరముగా సంగతులు తెలియలేదు. కాగా కనీసం 640 మంది సెక్యూరిటీ ఖైదీల కుటుంబములకు అలవెన్సు లిచ్చిరని తెలియుచున్నది. వీనిలో నన్నియు గత ఆగస్టు తరువాత అరెస్టయినవారి కుటుంబములు కావు. ప్రభుత్వమువారు నిర్వచించిన పై సిద్ధాంతము ఉదారమైనదని ప్రభుత్వమువారికి సంతృప్తికలిగినది. ఈ సిద్ధాంతము నందరికి వర్తింపజేయవలెనని యిటీవల ఇండియా ప్రభుత్వమువారు రాష్ట్రీయ ప్రభుత్వములను కోరిరి.

వెలుపలివారితో మాట్లాడుటకు సౌకర్యములు

కుంభ్రా గారడిగిన మరియొక ప్రశ్నకు ప్రత్యుత్తర మొసంగుచు హోంసెక్రటరీ యిట్లు చెప్పెను:—

ఫీఫ్ కమిషనర్ల రాష్ట్రములలో సాధారణ సెక్యూరిటీ ఖైదీలు రెండు తరగతులుగా నున్నారు. మొదటి తరగతివారు వెలుపలివారితో నెలకు రెండుసారు మాట్లాడవచ్చును. రెండవతరగతివారు ఒక్కసారి మాత్రము మాట్లాడవచ్చును. సర్వత్ర ఈపద్ధతినే అనుసరింపవలసినదని యిటీవల మేము రాష్ట్రీయ ప్రభుత్వములవారిని కోరితిమి.

కాంగ్రెసు సెక్యూరిటీ ఖైదీలు అసలు యెవరితోను మాట్లాడరాదను నిబంధన ఫీఫ్ కమిషనరు రాష్ట్రములలో నిటీవలనే సడలించితిమి. ఇట్టి ఖైదీలందరు ఆర్థికము తమ కుటుంబములవారితో సంబంధ విషయములను గూర్చి నెల కొకసారి మాట్లాడ వచ్చును. ఇందు విషయమున కేంద్రప్రభుత్వమువారి పద్ధతి ననుసరింపవలసినదని యిటీవల మేము రాష్ట్రీయ ప్రభుత్వములను కోరితిమి. కొన్ని రాష్ట్రీయ ప్రభుత్వములు విడివరగా యీ పద్ధతి నవలంబించును.

సెక్యూరిటీఖైదీలను చూచుటకు అనధికార విజిటర్లకు అనుమతి నొసంగు విషయమై హోంసెక్రటరీ గావించియుండిన వాగ్దానమును గూర్చి కామ్రాని స్మిత్ గారిట్లు చెప్పిరి:—

అన్ని రాష్ట్రములలోను కాంగ్రెస సెక్యూరిటీఖైదీలను చూచుటకు అనధికార విజిటర్లకు అనుమతి యొసంగబడెనని రాష్ట్రీయ ప్రభుత్వములండి వచ్చిన ప్రశ్నల తరముల వలన తెలియుచున్నది. ఫీఫ్ కమిషనరు రాష్ట్రములలో అనధికార విజిటర్లు కాంగ్రెసు సెక్యూరిటీఖైదీలను చూచుటకు ప్రతిషేధ మేమియు లేకపోయినను, జిల్లాలలో ఒక్కసారి మాత్రము అనగా 1942 సం॥ అక్టోబరు 7 వ తేదీన అనధికార విజిటర్లు కాంగ్రెసు సెక్యూరిటీఖైదీలతో సహా సెక్యూరిటీ ఖైదీల నక్కడికి చూచి.

1942 సం॥ ఆగస్టు లో యేతు ఒక్కడ మాత్రము ఇండియా ప్రభుత్వ ఉత్తరువు నుసరించి డిటెయిను చేయబడెను. ఈ సంస్థ భారతదేశ తూర్పుప్రాంతి రక్షణ సంబంధమైన సైనికకారణములకు లోనై డిటెయిను చేయబడిన రుసా గాంధి, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు మున్నగు కొందరు చేయుండలేదు. వీరు కేంద్రప్రభుత్వమువారి కోర్కెపై రాష్ట్రీయప్రభుత్వములు ఉత్తరువుల ననుసరించి డిటెయిను చేయబడిరి. ఈ ఒక్క సెక్యూరిటీ ఖైదీ విషయములో డిటెయిను చేయబడెనని అధికార విజిటరు ఈతని చూచుటకు అనుమతి నిరాకరింపబడెనని నమ్మలకు కారణములు కలవు. కాని యింగు విషయమై పూర్తిగా సంగతులు తెలియలేదు.

రాష్ట్రీయ. కె. సి. సి. కార్పొరేషను

యుద్ధానంతరం యు. కె. సి. సి. వారి వ్యాపారం విధిగా ఆగిపోకుండని బ్రిటిషు ప్రభుత్వమువారు వాగ్దానమిచ్చినట్లు నియోగిగారి ప్రశ్నకు సమాధానంగా నేను భారత అసెంబ్లీలో అజీజుల్ హక్ గారు చెప్పారు. అల్లాఅని శాశ్వతంగా వారు ఇక్కడ ఇండియన్లతో పోటీగా కూర్చుంటారని అనుకోలేనన్నారు ఇప్పటికే చెప్పినా వాళ్లకు ఇబ్బంది పెట్టవద్దనుకుందని బ్రిటిషు ప్రభుత్వఅభిప్రాయమట.

దూది బట్టలు కంట్రోలు ఉత్తరువు

రైల్వేలలో రవాణాసౌకర్యాలు యివ్వబడును

న్యూఢిల్లీ, ఆగస్టు 6:—

1943 సం॥ దూదిబట్టలు నూలుకంట్రోలు ఉత్తరువు ఆగస్టు 1 వ తేదీలోగా తయారైన దూదిబట్టలుగాని నూలుగాని ఆగస్టు 31 తరువాత చేళ్లలో నుంచరాదనియు, అట్టి బట్టలు నూలు చిల్లర అమ్మకాలమూలము అక్టోబరు 31 వ తేదీ మించకుండా అమ్మివేయాలనియు విధించుచున్నది.

రైల్వేలలో రవాణాసౌకర్యాలు లేకుండేకారణమున తమవద్దగల నిలవపరకును పంపివేయుటానికి చాలాయిబ్బందిగనున్నదని సంయుక్తరాష్ట్రంలో పలువర్తకులు మిల్లులో పిర్యాదు చేసియున్నారు కొన్నూరునుండి కు. పి. యితర జిల్లాలకు రైలుమీద బట్టల పరకును పంపుట కెట్టి ఆటంకం లేదనీ కిప్యుటీ రైల్వే రీజనలు కంట్రోలరు దెలుపుచున్నారు. అట్టి రవాణాలకు సర్వవిధముల సహాయ మొసగబడుననికూడా వారు దెలిపియున్నారు.

కొన్నిరకాల సరకులకు మినహాయింపు

బొంబాయి, ఆగస్టు 6:—

దూది బట్టలు నూలు కంట్రోలు ఉత్తరువువల్ల కొన్నిరకాల సరకుల వ్యాపారానికి క్షేమముగా యిబ్బంది కలుగుచున్నదని వర్తకులు తెలుపుకొని యున్నందున (1) అలికపనుల సరకు, (2) రెడీమేడ్ వస్త్రాల (ధోవతులు చీరలు తప్ప) (3) రెండువేల రూపాయల పొడుసుమించని కుట్టుపనికి ఉపయోగపడేదారము (4) దూది తాళ్లు తేపులు మొదలగు చిల్లర రకాలు యీ ఉత్తరువు నుండి తెప్పుపైలు కమిషనరు మినహాయించెను.

ఎందరువిద్యార్థులఅరెస్టు

బందరు, ఆగస్టు 7:—

విద్యార్థులందరు సమ్మె కట్టవలయునని ఉద్బోధించు కరపత్రములను పంచిపెట్టినందుకు సాయంకాలం స్థానికవిద్యార్థులు పారేపల్లి రంగారావు, తెంగిరాల వెంకట సీతారామచంద్రశాస్త్రిగార్లను అరెస్టుచేసి సబ్‌జైలునం దుంచిరి.

సరువారంవాడు ఘంటశాలలో గొట్టిపాటి వెంకటరత్నం గారు అరెస్టుచేయబడిరి. వీరుకాక [illegible] పేరోరువందల్లో [illegible] బడిరి.

చేమకూర్ ఆర్టు అకాడమీ

మదరాసు, ఆగస్టు 7:—

అన్నామలై యూనివర్సిటీ కోసం శ్రీ యస్. యస్. చేమకూర్ వ్రాసిన డా॥ బి. నారాయణస్వామినాయుడు సర్ కె. వి. రెడ్డినాయుడుగారల చిత్రాలు చూడెదలచినవారు మైలాపూరు 19, నంబరు అప్పర్ స్వామిలోయిల్ వీధికి వచ్చి 7, 8 వ తేదీలలో సాయంకాలము 3½-6 గంటల మధ్య చూడవచ్చునని యస్. యస్. చేమకూర్ గారు వ్రాయుచున్నారు.

మద్రాసుకు రాజప్రతినిధి రాక

న్యూఢిల్లీ, ఆగస్టు 5:—

ఈ నెల మధ్యప్రాంతంలో రాజప్రతినిధి మద్రాసు వెళ్లనున్నారని తెలుస్తోంది.

రష్యాయుద్ధం

(1-వ పేజి తరువాయి)

గాలిన్గ్రాడు విజయము తరువాత పేరొక్కగల్గిన ఓరెలు విజయము మీ ఓరెలు బియల్గరోడు విజయములను స్మరించుకుగా కేంద్రమాస్కోలో 12 తుపాకుల ఫిరంగిగుండ్లు పేల్చిరి.

జర్మనుసమష్టం-సోవియటు ప్రకటన

సోవియటుప్రకటన: "జూలై 5 వ తేదీనుండి ఆగస్టు 5 వ తేదీవరకు జర్మను సైనికులు 1,00,000 మంది మరణించిరి. 4605 టాంకులు, 1623 ఫిరంగులు, 11 వేల లారీలు 2492 విమానములు నాశనమైనవి. 521 టాంకులును, 875 ఫిరంగులును 2521 మరఫిరంగులును స్వాధీనములకు యుద్ధభూమిలో లభించెను. 12418 మంది జర్మనులు ఖైదీలుగా చిక్కిరి.

ఓరెలు - కుర్స్కు - బియల్గరోడు ప్రాంతమున జర్మనులు కొట్టుదెబ్బలకు ఈ ప్రచండయుద్ధములో అంతిమవిజయము జర్మనీకి సమకూడునని హిట్లరు ఆశపడెను. తన సైనికులకు ఇచ్చిన ఉత్తరువులలో ఈ సంగతిని హిట్లరు దాచలేదు. అతని మాటను జర్మనులు నెరవేర్చజాలకపోయిరి. రష్యాలో వేసవికాలపు జర్మను దండయాత్ర భగ్నమైనది. వేసవిలో ఎన్నడును తమకే పురోగమనం, రష్యనులకే తిరోగమనం అని జర్మనులు చెప్పుచుండిరి. ఇట్టుకథలు నిజమనుకొన్నవారికి, అసలు నిజమేమిటో ఇప్పుడు తెలిసివచ్చినది. రష్యను లిప్పుడు జర్మనులపై విజృంభించుచున్నారు."

మద్రాసు నగరంలో రేషనింగు

స్కీము వివరాలు

చెన్నపురి, ఆగస్టు 5:—

మద్రాసు గవర్నమెంటారు 1943 మదరాసు రేషనింగ్ ఆర్డరును జారీచేశారు. అది ఎప్పుడు అమలులోకి వస్తుందో తర్వాత తెలుపబడుతుంది. రేషనింగ్ ఆఫీసరు అనుమతినిచ్చిన పాపులలోనే ధాన్యమును బియ్యమును అమ్మవలెను "అంగీకరించబడినకొట్టు" అనగా తన సంస్థలో పనిచేయు పనివారల నిమిత్తము యజమాని రేషనింగ్ ఆఫీసరు అనుమతిచే నడుపు "కొట్టు" అని అర్థాలు రేషనింగ్ ఆఫీసరుతోడు ఆసిస్టెంటు రేషనింగ్ ఆఫీసరు పనిచేయుచుండును.

ప్రతి ఇంటికి రేషన్ కార్డులు ఇచ్చెదరు. మద్రాసులో ఉండదలచి అట్లు లభించినవారు ఆసిస్టెంటు రేషనింగ్ ఆఫీసరుకు వ్రాసుకొనవలెను. ఒకదఫా పుచ్చుకున్నవారు తిరిగి పొందరాదు. ఆటుల ఒకటికన్న హెచ్చు పుచ్చుకొన్నవారు వెంటనే తిరిగి ఇచ్చివెయ్యవలెను. రెగ్యులర్ కార్డు ఇచ్చువరకు మందు అందని వారికి తాత్కాలికంగా ఒకకార్డును ఆసిస్టెంటు రేషనింగ్ ఆఫీసరు ఇచ్చును. అది రెండునెలలవరకు పనికి వచ్చును. ఒకవారం పైబడి 8 వారాలకు లోబడి మద్రాసులో ఉండదలచినవారికి ఈ తాత్కాలికపు కార్డులు ఇవ్వబడును. మధ్యన కొన్నాళ్లు పట్నములో అతను ఉండకపోయిన తెలిపిన ఆ వారములందు మాత్రము రద్దుచేయబడును. ఇవివారమునకిగాని, వారానికి రెండుసార్లు తెచ్చుకొనేట్లుగాని, రోజు తెచ్చుకొనేట్లుగాని మారుదు ధాలుగా ఇవ్వబడును. అవి కుటుంబయజమాని పేరిట ఉండును అందు ఆ కుటుంబమునకు ఇచ్చు "యూనిటు" ఉదహరించబడియుండును. 12 వర్షములు పైబడిన వ్యక్తికి రోజుకు రెండు యూనిట్లునూ, లోబడినవానికి రోజుకు ఒక యూనిటునూ ఇవ్వబడును. ఇందు రెండేళ్ళకు లోబడినవారిని చేర్చరాదు. ఒకవారం పైబడి కుటుంబంలోని మెంబర్లు ఏ కారణమునగాని ఇంటియందుండనిచో ఆ వివరమును రేషనింగ్ అధికారికి తెలిపరచినచో ఆ విధముగనే ఆ వారములకు రేషన్ కార్డు ఇవ్వబడును.

ఏ కార్మికుడు తన యజమాని పెట్టె "అప్రూవుడ్ హాపు"లో వచ్చు పరకుకు లోడు హెచ్చుగ కావలసినచో అదనపు రేషను కార్డుకు దరఖాస్తు చెయ్యవలెను అతడు విచారించి అవసరమైనచో ఇచ్చును కార్మికుడు కానివానికిగూడా రోజుకు ఒక [illegible] ఇచ్చు [illegible] ఆఫీసరుకు అధికారముకలదు.

ఒకవ్యక్తికి తనవంటి ఇష్టమనస్సుతో ఏ చిల్లరవర్తకుడుగాని నిరాకరించరాదు. పరుకు తెచ్చుకొనునపుడు తానుగాని తన ప్రతినిధిగాని గుర్తుకార్డును చూపించవలెను. చిల్లరవర్తకునివద్ద దాని ప్రతిబకటి ఉండవలెను. తాను రిజిష్టరు చేయబడినచోటనే పరుకును తెచ్చుకోవలెను.

మద్రాసులో అప్రూవుడుహాపు ఉన్న యజమానిదగ్గర పనిచేస్తున్న కార్మికునికి ఒకదఫా రోజుకు ఒక యూనిట్ చొప్పున రేషను కార్డు చూపకయే యజమాని ఒకనెల సరుకును ఇవ్వవచ్చును.

హోటళ్లకు సంస్థలకు వసతిగృహాలకు వాటి యజమానికి రేషన్ పర్మిట్లు ఇవ్వబడును. రెండేసి వారాలకొకసారి రేషన్ ఆఫీసరుకు అతడు ఇండెంటును దాఖలపరచవలెను. రేషనుకార్డు ఒకటి ఆఫీసరుగారికి, ఇంకొకటి వాడుకుదారుకు, మరొకటి ప్రతిటోకుపంపకదారునికి పంపబడును.

చిల్లర వర్తకుడు రిజిష్టరుపట్టి నడుపవలెను. వారమున కొకసారి రేషనింగ్ ఆఫీసరుకు కూపన్లిట్టోనో సహా రేషనింగ్ ఆఫీసరుకు పంపిన అతడు కూపన్లిట్టేలను తనవద్ద ఉంచుకొనును. అతడు సప్లయి చెయ్యవలసిన సరుకు తర్వాత తెలియచేయబడుచుండును

ప్రజాసామాన్య సాస్వతము

మదరాసు, ఆగస్టు 7:—

నిన్న సాయంకాలము మైలాపూర్ శ్రీ రామకృష్ణ మిషన్ స్టూడెంట్సు హోమ్ ఆంధ్ర విద్యార్థిసంఘ ప్రారంభోపన్యాసము "ఆంధ్రప్రభ" సంపాదకులు శ్రీ వారణాసి సుబ్రహ్మణ్యం గారు రిచేసారు గబడెను మదరాసు యూనివర్సిటీ తెలుగురీడరు మహామహోపాధ్యాయ శ్రీ కోడూరి రామకృష్ణయ్యపంతులుగారు అధ్యక్షత వహించిరి.

ప్రారంభోపన్యాసకులు భాషానిమయాలు చెప్పుచూ దినందిన జీవితములోని ఘటనల సారస్వతములో ప్రతిఫలించవలసిన గుణవిశేషతను సూచించిరి. కవి, తాను వ్రాసిన మధ్యన ఊహాలోకంలో విహరిస్తూ ఆనందిస్తూ కవిత్వం వ్రాసేకన్న వాస్తవిక సంఘటనలు మనోరంజకంగా సృష్టి చికలం నడపడం మంచిదన్నారు

తరువాత అధ్యక్షులు మాట్లాడుచు ప్రజాజీవితాన్ని, అప్పటి సాంఘిక వ్యవస్థలను, ప్రతిజాతి, ప్రతివాఙ్మయము ఏకాగ్రతతో ప్రతిబింబ చేస్తూనే యుంటుం దనియు, ఆంధ్ర సారస్వతములోని ప్రబంధాలద్వారా మరియు ఆయా కాలాలలో ప్రజాజీవితాన్ని గురించిన విశేషాలు, సాంఘిక పరిస్థితులు తెలిసికొనగలుగు తున్నామనియు నుడివిరి.

కలరు కుంకము
సరస్వతి:—లక్ష్మమ్మగారూ! ఎప్పుడు లేని కళ నేడు మీమొహంలో కనిపిస్తున్నదే! ఏమిటమ్మా అది.
లక్ష్మమ్మ:—భానక్కా! ఏమంటారా! మొన్న మా యింటావిన వెళ్ళబట్టం వెళ్లారుగదూ! అక్కడు టి. గురుస్వామిశెట్టిగారిఇంట్లో కలర్‌కుంకుమ కొనితెచ్చారు. అది పెట్టుకొన్నాను. అందేన అక్క!
సరస్వతి:—ఆ అడ్రసు నాకుకూడ చెప్పుమా కెప్పించుకుంటాను.
లక్ష్మమ్మ:—టి. గురుస్వామిశెట్టిగారు
144, ఆదియప్పనాయకన్ వీధి, జి. టి. మద్రాసు.

సరస్వతీ పాకెట్ డిక్షనరి
బజారులో నున్న ఈ మాదిరి నిఘంటువులలో శ్రేష్ఠమైనది. సుమారు 17,000 ఇంగ్లీషు మాటలకు తెలుగర్థములు వివరముగా వ్రాయబడినవి. ఇది చేతనున్నవారికి సాధారణముగా పెద్ద నిఘంటువుల అక్కర ఉండదు. హైస్కూళ్లలో చదువు బాలబాలికలకు, ప్రైవేటుగా ఇంగ్లీషు నేర్చుకొనువారికి, ట్యూటర్లకు, మిషల ఉపయోగకరము. పాకెట్టు సైజు. గ్లేజుకాగితాలు. 665 పేజీలు. గిల్టుకాలిగో. వెల రు 1-8-0.
వివరములకు:—సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి, ఆంధ్రదేశము.

ఉచిత సలహా:—
పండిత ఇ. ఎస్. గోవన్
నాడీపరీక్ష నిపుణులు
ఎల్లవిధములైన దీర్ఘవ్యాధులకు చికిత్స చేయుదురు.
విశాఖపట్టణములో 1 రోజు; ఆగస్టు 10 తేదీన
టర్నర్స్ సత్రములో.
అనకాపల్లిలో 2 రోజులు: ఆగస్టు 11, 12 తేదీలలో
లోకల్‌ఫండ్ రెస్టు హౌస్‌లో.
కాకినాడలో 2 రోజులు: ఆగస్టు 13, 14 తేదీలలో
మునిసిపల్ రాధారి బంగాళాయందు.
టమిల్‌నాడు ఆయుర్వేదిక్ ఫార్మసీ లిమిటెడ్,
ఎగ్మూరు, — మదరాసు.

6—8—43 శుక్రవారం నుండి
4-వ వారం ★స్టార్‌లో★
బొంబాయిటాకీస్‌వారి
"కిస్మెట్"
అశోక్ కుమార్
భాషవాలను ధిక్కరించాడు
ముంతాజ్ శాంతి
తిరుచినాపల్లి — గైటీలో 2-వ వారం.

ఆనంద బ్రదర్సు
మాన్యుఫాక్చరర్లు ఏజంట్లు, డిస్ట్రిబ్యూటర్లు:
334, తంబుచెట్టి వీధి,
జి. టి. మద్రాసు.
మా బొంబాయి ఆఫీసును ఈ క్రింది ప్రదేశమున స్థాపించితిమని తెల్పుటకు సంతసించుచున్నాము.
లాల్‌గిర్ ఛేంబర్సు,
టాప్‌ఫ్లోర్ - టామరిండ్ లేన్,
ఫోర్టు - బొంబాయి.
టెలి { ఫోన్: 25668
గ్రాం: 'ANANDBROS' Bombay.
బెంగుళూరు ఆఫీసు: మైసూర్ బ్యాంక్ భవనములు, అవెన్యూరోడ్డు, బెంగుళూరు సిటీ.
డిపోలు: బెజవాడ & షోలాపూర్



Edited, Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.